


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



ఓపెన్ డిబేట్‌కు సిద్ధమా జగన్!?

8

# ఉత్సాహంగా.. ఉద్వేగంగా..




కూటమి పార్టీలు తొలిసారిగా ఉమ్మడిగా అనంతపురంలో నిర్వహించిన సూపర్ సిక్స్‌– సూపర్ హిట్ విజయోత్సవ సభ అదరహో అనిపించింది. బహిరంగ సభకు భారీ సంఖ్యలో జనం, పార్టీ శ్రేణులు హాజరయ్యారు. ప్రజల ఆశీర్వాదంతో తమ హిట్ కాంబినేషన్ కొనసాగుతుందని కూటమి నేతలు సభావేదికగా ప్రకటించారు. అనంతపురంలోని ఇంద్రప్రస్థానగర్ వద్ద ఏర్పాటు చేసిన ఎన్డీఏ కూటమి 15 నెలల పాలనా విజయాలపై ఏర్పాటు చేసిన సూపర్ సిక్స్‌– సూపర్ హిట్ సభ బంపర్ హిట్టయ్యింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సహా టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు భారీ బహిరంగ సభకు హాజరయ్యారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు సభా వేదికపైకి వస్తూనే కూటమి అగ్రనేతలు చంద్రబాబు, పవన్‌కల్యాణ్, మాధవ్‌లు సూపర్ సిక్స్ జెండాలతో ర్యాంప్‌పైకి వెళ్లి పార్టీ శ్రేణులు, ప్రజలకు అభివాదం చేశారు. జెండాలు ఊపుతూ ఉత్సాహపరిచారు. ప్రతిగా ప్రజలు, పార్టీ శ్రేణులనుంచి అమితమైన స్పందన కనిపించింది. ఈలలు వేస్తూ, జై సీబీఎన్, పవన్ కల్యాణ్ అంటూ నినాదాలతో ప్రాంగణం మార్మోగింది.

( కథనాలు లోపలి పేజీలలో..)




ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు అనంతపురం సభా పర్యటనను రద్దు చేసుకుని ఆర్టీజీఎస్‌లో ఉండిపోయిన మంత్రి లోకేశ్. కల్లోలాన్ని ఎదుర్కొంటున్న నేపాల్లో చిక్కుకున్న తెలుగు ప్రజలకు ధైర్యం చెబుతూ.. క్షేమంగా రాష్ట్రానికి తిరిగి తీసుకొచ్చే రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమైన లోకేశ్

# క్షేమంగా తీసుకొస్తా

- నేపాల్‌లోని తెలుగు ప్రజల భద్రతే ముఖ్యం
- సీఎం ఆదేశాలతో పరిస్థితిని క్షణక్షణం సమీక్షిస్తున్నాం
- ఇప్పటివరకు 12 ప్రాంతాల్లో 217మందిని గుర్తించాం
- నేటి మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో రాష్ట్రానికి రాక
- మీడియా సమావేశంలో మంత్రి నారా లోకేష్ వెల్లడి

4

నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని గురువారం సాయంత్రానికి క్షేమంగా ఇంటికి చేర్చే బాధ్యత కూటమిదే. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాం. అక్కడ చిక్కుకున్న తెలుగువారిని రాష్ట్రానికి తీసుకొచ్చే చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. దాంతో ఉదయం నుంచీ ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌నుంచి పరిస్థితులను సమీక్షించాం. హెూంమంత్రి అనిత, మంత్రి దుర్గేష్ మానిటరింగ్‌లో సహకరించారు. ఏపీ భవన్‌లో ఎమర్జెన్సీ సెల్ ఏర్పాటు చేసి తెలుగువారిని ఆచూకీ ఆరాతీసి తెలుసుకున్నాం.

# రామరాజ్యమే లక్ష్యంగా...

- ఏపీకి సుపరిపాలన అందించే బాధ్యత కూటమిది
- ఎన్నికలు ఎప్పుడొచ్చినా వన్‌సైడ్‌గా గెలిపించే బాధ్యత మీది
- రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకునేది లేదు..
- ఇక్కడున్నది సీబీఎన్.. ఆ విషయం గుర్తెరగాలని హెచ్చరిక
- వైసీపీ నేతది దృతరాష్ట్ర కౌగిలంటూ.. ఎద్దేవా చేసిన సీఎం
- సీమ అభివృద్ధిపై పేటెంట్ తమదేనంటూ చంద్రబాబు ప్రకటన
- 'సూపర్ సిక్స్ -సూపర్ హిట్' సభలో ఉత్సాహంగా ప్రసంగం
- విజయోత్సవ వేదికనుంచి ఆటో డ్రైవర్లకు అనూహ్య కానుక
- దసరాకు రూ.15వేల ఆర్థిక సాయం ప్రకటించిన సీఎం
- ఏటా ఆర్థిక సాయం అందుతుందని వరమిచ్చిన చంద్రబాబు



ఫేక్ రాజకీయాలతో మోసం చేయాలని వైసీపీ చూస్తోంది. వైకాపా ఉనికి కోల్పోతుండటమే అందుకు కారణం. పార్టీ ఆఫీసులు మూసేసి.. సోషల్ మీడియా ఆఫీసులు ఓపెన్ చేశారు. ఎన్నికల సమయంలో సిద్ధం.. సిద్ధం అని ఎగిరిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాడట. రాజకీయాల్లో ఓనమాలు తెలియని వ్యక్తి ప్రతిపక్ష హోదా అడుగుతుంటే నొవ్వొస్తోంది. ప్రతిపక్ష హోదా ఇచ్చేది నేను కాదు.. ప్రజలు.

2



అనంతపురంలో కూటమి నిర్వహించిన 'సూపర్ సిక్స్' –సూపర్ హిట్' సభకు హాజరైన అశేష జనం



# రామరాజ్యమే లక్ష్యంగా...

అనంతపురం (చైతన్య రథం): కూటమి పార్టీలు తొలిసారిగా ఉమ్మడిగా అనంతపురంలో నిర్వహించిన సూపర్ సిక్స్– సూపర్ హిట్ విజయోత్సవ సభ అదరహో అనిపించింది. బహిరంగ సభకు భారీ సంఖ్యలో జనం, పార్టీ శ్రేణులు హాజరయ్యారు. ప్రజల ఆశీర్వాదంతో తమ హిట్ కాంబినేషన్ కొనసాగుతుందని కూటమి నేతలు సభావేదికగా ప్రకటించారు. అనంతపురంలోని ఇంద్రప్రస్తానగర్ వద్ద ఏర్పాటు చేసిన ఎన్డీఏ కూటమి 15 నెలల పాలనా విజయాలపై ఏర్పాటు చేసిన సూపర్ సిక్స్–సూపర్ హిట్ సభ బంపర్ హిట్టయ్యింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సహా టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు భారీ బహిరంగ సభకు హాజరయ్యారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు సభా వేదికపైకి వస్తూనే కూటమి అగ్రనేతలు చంద్రబాబు, పవన్‌కల్యాణ్, మాధవ్‌లు సూపర్ సిక్స్ జెండాలతో ర్యాంప్‌పైకి వెళ్లి పార్టీ శ్రేణులు, ప్రజలకు అభివాదం చేశారు. జెండాలు ఊపుతూ ఉత్సాహపరిచారు. ప్రతిగా ప్రజలు, పార్టీ శ్రేణులనుంచి అమితమైన స్పందన కనిపించింది. ఈలలు వేస్తూ, జై సీబీఎన్, పవన్ కల్యాణ్ అంటూ నినాదాలతో విజయోత్సవ సభా ప్రాంగణం మార్మోగింది. అనంతరం మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు రామరాజ్యం లక్ష్యంగానే కూటమి పరిపాలన సాగుతుందని ప్రకటించారు. సభా వేదికనుంచి ఆటో డ్రైవర్లకు అనుకోని కానుకను ప్రకటించారు. దసరా రోజున ఆటో డ్రైవర్లందరికీ

- ఏపీకి సుపరిపాలన అందించే బాధ్యత కూటమిది
- ఎన్నికలు ఎప్పుడొచ్చినా వన్‌సైడ్‌గా గెలిపించే బాధ్యత మీది
- రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకునేది లేదు..
- ఇక్కడున్నది సీబీఎన్.. ఆ విషయం గుర్తెరగాలని హెచ్చరిక
- వైసీపీ నేతది ధృతరాష్ట్ర కౌగిలంటూ.. ఎద్దేవా చేసిన సీఎం
- సీమ అభివృద్ధిపై పేటెంట్ తమదేనంటూ చంద్రబాబు ప్రకటన
- 'సూపర్ సిక్స్ -సూపర్ హిట్' సభలో ఉత్సాహంగా ప్రసంగం
- విజయోత్సవ వేదికనుంచి ఆటో డ్రైవర్లకు అనూహ్య కానుక
- దసరాకు రూ.15వేల ఆర్థిక సాయం ప్రకటించిన సీఎం
- ఏటా ఆర్థిక సాయం అందుతుందని వరమిచ్చిన చంద్రబాబు

ఆర్థిక సాయం కింద రూ.15 వేల రూపాయల్ని అందిస్తామని స్పష్టం చేశారు. ఏటా ఈ మొత్తం ఆర్థికసాయంగా వారికి అందుతుందని స్పష్టం చేశారు. సీఎం మాట్లాడుతూ.. "అకుంఠిత దీక్షతో రాష్ట్రం కోసం పనిచేస్తున్నాం. ప్రజలకు న్యాయం చేయాలి.. రాష్ట్ర పునర్నిర్మాణం జరగాలన్నదే నా ఆలోచన, పవన్ కల్యాణ్ ఆలోచన. ప్రజల భవిష్యత్తే మాకు ముఖ్యం. రాష్ట్రానికి మంచి చేయాలనే మా సంకల్పానికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుంది. ప్రధాని నరేంద్ర మోదీ అన్ని విధాలా అండగా ఉన్నారు. ఈ సభా వేదికగా ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నా. మూడు పార్టీల కార్యకర్తలు, నేతలకు ఒకమాట చెపుతున్నా... మీరంతా కాలర్ ఎగరేసుకుని తిరిగేలా పాలన అందిస్తున్నాం. మనం పాలకులం కాదు. సేవకులం. మనం పెత్తందారులం కాదు.. ప్రజల భవిష్యత్ కోసం పని చేసేవాళ్లం. అహంకారం, అవినీతి, అలసత్వం, అసంతృప్తి అనేది మన దరికి రానివ్వొద్దు. ఏ పొరపాటూ చేయొద్దు. జెండాలు మోసే మూడు పార్టీల కార్యకర్తలకు న్యాయం చేయడం మా బాధ్యత. ఐకమత్యంతో ఉండాలి... కలిసి ఉంటేనే మనకు బలం. పీ4 కార్యక్రమంలో అంతా భాగస్వాములవ్వాలని కోరుతున్నా. సమాజానికి కొంత తిరిగిద్దాం. రామరాజ్యంలాంటి పాలన ఇచ్చే బాధ్యత నాది, పవన్ కళ్యాణ్, మాధవ్‌ది.

నా దృష్టిలో సీఎం అంటే చీఫ్ మినిస్టర్ కాదు... కామన్ మ్యాన్. ఎమ్మెల్యేలు కూడా కామన్ మ్యాన్‌లా ఉండాలి. ఎన్నికలకంటే మన పరపతి పెరిగింది. ఇది శాశ్వతంగా ఉండాలి. ఎమ్మెల్యే తప్పు చేసినా.. కార్యకర్త తప్పు చేసినా... అధికారి తప్పు చేసినా... ప్రభుత్వానికే చెడ్డ పేరు. కూటమి పాలనలో సంక్షేమం సూపర్ హిట్.. అభివృద్ధి సూపర్ హిట్. కలిసి పోటీ చేశాం. కలిసి గెలిచాం, కలిసి పనిచేస్తాం" అని ముఖ్యమంత్రి అన్నారు.



## సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు

గత పాలకులు ఓట్ల కోసమే సంక్షేమం చేశారని.. సంక్షేమం అంటే తాత్కాలిక అవసరం తీర్చడం కాదని సీఎం అన్నారు. ఈ విజయోత్సవ సభకు కారణమైన స్త్రీశక్తికి వందనం, యువత పోరాటాలకు వందనం, అండగా నిలిచిన అన్నదాతకు వందనం, ప్రతి తల్లికీ వందనం, కార్యకర్తల కష్టానికి, త్యాగానికి వందనమని ముఖ్యమంత్రి అన్నారు. దీనిపై మాట్లాడుతూ.. "బాధ్యతగల ప్రభుత్వంగా ఇచ్చిన మాటను నెరవేర్చిందని చెప్పడానికే ఇక్కడకు వచ్చాం. నేపాల్ ఆందోళనల్లో 200మంది తెలుగువారు చిక్కుకు పోయారు. మంత్రి నారా లోకేష్ ఆర్టీజీఎస్ నుంచి పర్యవేక్షిస్తున్నందున సభకు రాలేకపోయారు. తెలుగు వారిని స్వస్థలాలకు తీసుకవచ్చేలా ఆయన బాధ్యత తీసుకున్నారు. అన్ని వర్గాలతో చర్చించి 2024 ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలు తెచ్చాం. 2023 మే 28న రాజమండ్రి మహానాడులో సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించాం. అదే సమయంలో కూటమి మేనిఫెస్టోతో ఎన్నికలకు వెళ్లి ప్రజా తీర్పు కోరాం. 2024 ఎన్నికలు చరిత్రను తిరగరాశాయి. కనీవినీ ఎరుగని రీతిలో 57శాతం ఓట్ షేర్, 93శాతం స్ట్రైక్ రేట్‌తో 164అసెంబ్లీ సీట్లు గెలిపించారు.21 లోక్‌సభ సీట్లు గెలుచుకున్నాం. ప్రతి పక్షానికి హోదాలేకుండా చేసిన మీకు అభినందనలు.గత ప్రభుత్వం ప్రజావేదిక కూల్చివేతతోపాలన మొదలుపెట్టి రాష్ట్రాన్ని అగాథం లోకి నెట్టివేసింది. రూ.10లక్షల కోట్ల అప్పులు, తప్పులు, పాపాలు,అక్రమాలు, వేధింపులు, దోపిడీలు, దౌర్జన్యాలు, మహిళలపై దురాగతాలు, అవినీతితో అంతటా అశాంతి, అభద్రత కలిగించారు. 93 కేంద్ర ప్రాయోజిత పథకాలు నిలిపివేశారు. నిరుద్యోగం, గంజాయి, డ్రగ్స్ తెచ్చిపెట్టారు. 15 నెలలుగా అనేక సవాళ్లను అధిగమించి ఒక్కో అడుగు వేస్తూ రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెడుతున్నాం. నిర్వీర్య మైన వ్యవస్థలను సరిదిద్ది... మాట ఇచ్చినట్టు అన్ని పథకాలు అమలు చేస్తున్నాం. అందులో భాగంగానే పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలు మార్చే సూపర్ సిక్స్ అమలుచేశాం. అందరిసహకారంతో సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసి మాట నిలబెట్టు కున్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు.

## సూపర్ సిక్స్ - బంపర్ హిట్

"సూపర్ సిక్స్ అంటే హేళన చేశారు. పింఛన్ల పెంపు అంటే అసాధ్యమన్నారు. పిల్లలందరికీ తల్లికి వందనం అంటే ట్రోల్ చేశారు. మెగా డీఎస్సీ అవ్వదన్నారు... దీపం వెలగదన్నారు... ఫ్రీ బస్సు కదలదన్నారు. ఇవన్నీ నిజం చేశాం. కోట్లమంది లబ్ది పొందారు. ఏ వ్యక్తి జీవితాన్ని అయినా, ఏ కుటుంబ స్థితిగతులను అయినా మార్చేది చదువు. ప్రతి పేద బిడ్డా చదవాలని 'తల్లికి వందనం" తీసుకువచ్చాం. ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా, పరిమితులు లేకుండా

- (మిగతా వివరాలు 3లో)

# రామరాజ్యమే లక్ష్యంగా...





(2వ పేజీ తరువాయి)

అందరికీ రూ.15 వేలు చొప్పున అందించాం. 67 లక్షలమంది విద్యార్థుల చదువులకు ఒకేసారి రూ.10 వేల కోట్లు ఇచ్చాం. ఇది రూ.10 వేల కోట్ల పథకం కాదు. మీ బిడ్డల బంగారు భవిష్యత్‌కు ప్రభుత్వం పెడుతున్న పెట్టుబడి. తల్లుల నమ్మకాన్ని నిలబెట్టాం కాబట్టే 'తల్లికి వందనం' సూపర్ హిట్. నాడు బాబే మీ డ్రైవర్ అన్నాను. చెప్పినట్టుగానే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. నా తెలుగింటి ఆడబిడ్డల సంతోషమే నా సంతోషం. ఉపాధి, వైద్యం, కాలేజీ, ఆలయం... ఎక్కడికైనా నా ఆడబిడ్డలు దర్జాగా వెళ్లి రావొచ్చు. ఇప్పటివరకు 5 కోట్లమంది ఫ్రీ బస్సు ఎక్కారు. రూ.175 కోట్ల మేర మహిళలకు ఆదా అయ్యింది. మీకు ఆర్థిక వెసులుబాటును, గౌరవాన్ని పెంచేందుకు తెచ్చిందే స్త్రీ శక్తి. ఫ్రీ బస్ జెట్ స్పీడుతో దూసుకెళ్తోంది కాబట్టే 'స్త్రీశక్తి' సూపర్ హిట్ అయ్యింది. రైతు బాగుంటేనే సమాజం బాగుంటుంది. ఎన్డీఏ కూటమికి రైతే రాజు. మనకు అన్నంపెట్టేది అన్నదాత. రైతన్నకు అండగా ఉండేందుకే అన్నదాత సుఖీభవ పథకం తెచ్చాం. కేంద్రంతో కలిసి ఏడాదికి 3 విడతల్లో రూ.20 వేలు ఇస్తామన్నాం. తొలి విడతగా ఇప్పటికే రూ.7 వేలు ఇచ్చాం. 47 లక్షలమంది రైతులకు రూ.3,173 కోట్లు జమ చేశాం. అనంతపురం రైతాంగానికి నీళ్లు అందాయి. ఏ రైతుకు యూరియా కొరత రానివ్వకుండా నేను బాధ్యత తీసుకుంటాను. కేంద్రం మన అవసరం మేరకు యూరియా అందిస్తోంది. ఆర్థిక కష్టాలున్నా... అండగా నిలిచాం కాబట్టే అన్నదాత సుఖీభవ సూపర్ హిట్ అయ్యింది. ఉమ్మడి రాష్ట్రంలో దీపం పథకం తెచ్చి మహిళల వంటింటి కష్టాలు తీర్చాం. నేడు మళ్లీ దీపం-2 పథకం ద్వారా ఉచితంగా ఏటా 3 సిలిండర్లు ఇస్తున్నాం. ఇప్పటికే రూ.1704 కోట్లు ఖర్చు చేసి... 2.45 కోట్ల ఉచిత సిలిండర్లు మహిళలకు ఇచ్చాం. ప్రతీ ఇంటా వెలుగులు నింపాం కాబట్టే... 'దీపం 2' సూపర్ హిట్ అయ్యింది. 20 లక్షలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు ఏడాదిలోనే భర్తీ చేశాం. ఒక్క రూపాయి అవినీతి లేకుండా మెరిట్ ఆధారంగా ఇచ్చాం. యువత అండగా ఉంటే కొండలను బద్దలు కొడతాం. నైపుణ్య శిక్షణ ద్వారా లక్షమంది యువతకు ఉద్యోగాలిచ్చాం. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేస్తే.... మనం రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం. ఇది మన బ్రాండ్. యువత మేలుకోవాలి. మీ భవిష్యత్‌ను బంగారు భవిష్యత్ చేసే బాధ్యత ప్రభుత్వానిది. యువత భవితకు భరోసా ఇచ్చాం కాబట్టే... యువగళం సూపర్ హిట్ అయ్యింది" అని సీఎం వ్యాఖ్యానించారు.

## పేదల జీవన ప్రమాణాలు పెంచేలా సంస్కరణలు

"నాడు ఉమ్మడి రాష్ట్రంలో ప్రతి ఇంటినుంచి ఒకరు ఐటీ ఉద్యోగిని తయారు చేశాం. దీంతో తలసరి ఆదాయం పెరిగి పేదరికం తగ్గింది. ఈసారి ప్రతీ ఇంటికో పారిశ్రామికవేత్తను చూడాలనేది నా సంకల్పం. లక్షమంది డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలయ్యేలా ప్రోత్సహిస్తున్నాం. ఈ లక్ష్యం సాధిస్తాం. భారతదేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమం మనం ఇస్తున్న 'ఎన్టీఆర్ భరోసా పింఛన్లు'. 'పేదల సేవలో' భాగంగా ప్రతీ నెలా 64 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నాం. ఒక్క పింఛన్ల పంపిణీకే ఇప్పటి వరకు సుమారు రూ.45 వేల కోట్లు ఖర్చు చేశాం. పేదవాడి ఆకలి తీర్చాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా 204 అన్న క్యాంటీన్లు పెట్టాం. వీటి ద్వారా ఇప్పటివరకు 5.6 కోట్ల భోజనాలతో కడుపు నింపాం. పేదలకు రూ.5కే భోజనం పెడితే ఇంతకంటే ఆనందం ఏముంది? గత ప్రభుత్వంలో పేదల పొట్టకొట్టి అన్న క్యాంటీన్లు మూసేశారు. కూటమి ప్రభుత్వం అందరి ప్రభుత్వం. అన్ని వర్గాల ప్రభుత్వం. అందరి జీవితాలు మార్చే ప్రభుత్వం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదల జీవితాలను మార్చేలా సంస్కరణలు తెస్తున్నాయి. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కోట్లమంది పేదల కొనుగోలు శక్తి పెంచుతుంది. పేదలను పైకి తీసుకురావాలని, ఆదాయం పెంచాలని ముందుకొచ్చాం. ఇదే స్ఫూర్తితో యూనివర్సల్ హెల్త్ స్కీం తెచ్చాం. దీంతో పేదల వైద్య ఖర్చులు తగ్గుతాయి. పేదలందరికీ రూ.25 లక్షల వరకూ ఆరోగ్యశ్రీ కింద ఆర్థికసాయం అందిస్తాం. ప్రతి వ్యక్తి ఆరోగ్యం కాపాడాలనే లక్ష్యంతో కొత్తగా సంజీవని ప్రాజెక్టు తెస్తున్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు

## భూమి ఇస్తే మెడికల్ కాలేజీ ఉన్నట్టేనా

రాష్ట్రంలో మెడికల్ కాలేజీ అంటే తెలియని నాయకుడున్నాడు. భూమి ఇస్తే మెడికల్ కాలేజీ పూర్తికాదు. రాష్ట్రంలో విద్యాసంస్థలకు ప్రాధాన్యత ఇచ్చాం. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు తెచ్చిన ప్రభుత్వం టీడీపీ. రాష్ట్రంలో 17 కాలేజీలుంటే పాడేరులో ఒకటి మాత్రమే మొదలుపెట్టాం. మిగిలిన 16 అలాగే ఉన్నాయి. శంకుస్థాపన చేసి రిబ్బన్ కట్ చేస్తే కాలేజీలు నిర్మించినట్టేనా.. అందుకే పీపీపీ విధానం తెచ్చాం. 2026-27నాటికి 4 కాలేజీలు, 2027-2028నాటికి 7 కాలేజీలు అందుబాటులోకి వస్తాయి. టీడీపీకి వెన్నుముక బీసీ సోదరులు. బీసీల అభివృద్ధికి ఎన్టీయే కట్టుబడి ఉంది. ఎస్సీ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన వర్గీకరణను ఎవరికీ నష్టం లేకుండా పూర్తి చేశాం. ఎస్టీల జీవన ప్రమాణాలు పెంచుతున్నాం. సామాజిక న్యాయం మా ధ్యేయం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 700 ప్రభుత్వ సేవలు పౌరులకు అందుబాటులోకి తెచ్చాం. డబుల్ ఇంజన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ గ్రోత్. కేంద్రంలో, రాష్ట్రంలో మన ప్రభుత్వాలే ఉండటంతో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోంది. 2025-26లో 10.5 శాతం జీఎస్‌డీపీ గ్రోత్ రేటు వచ్చింది. ఆల్ ఇండియాలో 8.8 శాతంఉంటే, మనం 10.5 శాతానికి వచ్చాం. అదీ కూటమి ప్రభుత్వ సత్తా" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## రప్పారప్పా అంటే ప్రజలు వారి బెండు తీశారు

"సంక్షేమంలో కూటమి దూకుడుతో వైసీపీ ఉనికి కోల్పోతోంది. అందుకే ఫేక్ రాజకీయాలతో ప్రజలను మోసం చేయాలని చూస్తోంది. ప్రభుత్వ కార్యక్రమాలకు అడ్డుతగులుతోంది. అసెంబ్లీకి రాకుండా పార్టీ ఆఫీసులు మూసుకుని.... సోషల్ మీడియా ఆఫీసులు తెరిచారు. సిద్ధం సిద్ధం అని ఎగిరిపడిన వాళ్లను, అసెంబ్లీలో చర్చకు సిద్ధమా అంటే... కిక్కురుమనడం లేదు. రాజకీయాల్లో ఓనమాలు తెలియని వాళ్లు ప్రతిపక్ష హెూదా కావాలంటున్నారు. ప్రతిపక్షహెూదా, ముఖ్యమంత్రి పదవి ప్రజలిచ్చేవని వారికి తెలియదా? ప్రజలందరూ జగన్ రెడ్డికి క్లాస్ తీసుకోవాలి. శాసనసభకు రాకుండా రప్పా రప్పా అని రంకెలు వేస్తున్నారు. ఇక్కడుంది సీబీఎన్, పవన్ కల్యాణ్. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి ఆడబిడ్డలను అవమానిస్తే ఖబడ్దార్. అవమానిస్తే 5 నిమిషాల్లో పోలీసులు మీ చొక్కాలు పట్టుకుంటారు. ఆడబిడ్డలను అవమానించేవాళ్లను శిక్షించొద్దా? వీళ్ల తీరు మారలేదు కాబట్టే పులివెందుల, ఒంటిమిట్ట ఉప ఎన్నికల్లో బెండు తీశారు. ప్రజాస్వామ్యంలో హింసారాజకీయాలు చెల్లవు. వైసీపీ నాయకుడిది ధృతరాష్ట్ర కౌగలి. ఎవరైనా పొరపాటున ఫేక్ మాటలు నమ్మి దగ్గరికి వెళితే ధృతరాష్ట్ర కౌగిలికి బలవుతారు. చాలా జాగ్రత్తగా ఉండాలని చెపుతున్నా" అని ముఖ్యమంత్రి అన్నారు.

## సీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్

హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగు గంగ ప్రాజెక్టులు తెలుగుదేశం హయంలో వచ్చినవే. సీమ పల్లెల్లో ఫ్యాక్షన్ అంతం చేసినా... నీళ్లు తెచ్చినా.. ఆ ఘనత మనదే. సీమలో అన్ని చెరువుల్లోకి నీరు వస్తోంది. భవిష్యత్‌లో 52 సీట్లు మనమే గెలవబోతున్నాం. 15 నెలల పాలనతో సీమలో కూటమి మరింత బలపడింది. సాగునీటి ప్రాజెక్టులతో ఎడారి నేలకు జీవం పోశాం. కియా కార్ల పరిశ్రమ తెచ్చాం.

అనంతను దేశంలో బ్రాండ్ చేశాం. నేడు మళ్లీ సీమ అభివృద్ధికి బ్లూప్రింట్ అమలు చేస్తున్నాం. రూ.3850 కోట్లతో హంద్రీ నీవా ద్వారా కృష్ణమ్మను కుప్పం వరకు తీసుకువెళ్లాం. ఐదేళ్లలో వాళ్లు చేయలేని పనిని వంద రోజుల్లో చేశాం. మనం నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులు నేటి ఆధునిక దేవాలయాలు. సమర్థ నీటి నిర్వహణతో సీమకు జలకళ తెచ్చాం. దీన్ని శాశ్వతం చేస్తాం. ఎవరు అడ్డుపడినా సీమ అభివృద్ధి ఆగదు. సూపర్ సిక్స్ సభ సూపర్ హిట్ చేసిన అనంతపురం జిల్లాకు ధన్యవాదాలు. జీడిపల్లి, భైరవానితిప్ప ఎత్తిపోతల పథకం, జీడిపల్లి, పేరూర ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెడతాం. ఉరవకొండ, కల్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాలకు నీరిచ్చేలా హంద్రీనీవా 36 ఏబీసీ ప్యాకేజీలపై దృష్టి పెడతాం. మడకశిర బ్రాంచ్ కెనాల్ ఆధునీకరణపై దృష్టి పెడతాం" అని ముఖ్యమంత్రి స్పష్టమైన హామీలిచ్చారు.





# తెలుగు ప్రజల భద్రతే ముఖ్యం

- నేపాల్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకొస్తాం
- సీఎం ఆదేశాలతో పరిస్థితిని క్షణక్షణం సమీక్షిస్తున్నాం
- ఇప్పటివరకు 12 ప్రాంతాల్లో 217 మందిని గుర్తించాం
- నేటి మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో రాష్ట్రానికి చేరుస్తాం
- మీడియా సమావేశంలో మంత్రి నారా లోకేష్ వెల్లడి



అమరావతి(చైతన్యరథం): నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని గురువారం సాయంత్రానికి క్షేమంగా ఇంటికి చేర్చే బాధ్యత కూట మి ప్రభుత్వానిదని విద్య, ఐటీ, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సచివాలయం నాలుగో బ్లాక్ పబ్లిసిటీ సెల్‌లో గురు వారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఉదయం నుంచి సీఎం ఆదేశాల మేరకు నేపాల్‌లో ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాం. అక్కడ తెలుగువారు ఎలా ఉన్నారు, వాళ్ల పరిస్థితి ఏమిటి, వారిని రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు చర్య లు తీసుకోవాలని చంద్రబాబు చెప్పారు. దాంతో ఉదయం నుంచి నేను ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉండి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాం. హోంమంత్రి అనిత, మంత్రి దుర్గేష్ అనంతపురం సభ నుంచి నేరుగా అమరావతికి వచ్చారు. మేం ముగ్గురం పరిస్థితిని మానిటరింగ్ చేశాం. ఏపీ భవన్‌లో ఎమర్జెన్సీ సెల్ ఏర్పాటు చేసి ఒక సింగిల్ నెంబర్ ద్వారా తెలుగువారిని సంప్రదించాం. ఎవరైతే ఆ నెంబర్‌కు ఫోన్ చేశారో.. ఒక ట్రాకర్ మెయింటెయిన్ చేసి ప్రతి రెండు గంటలకు ఒకసారి పరిస్థితిని సమీక్షించాం. వారికి అందుతున్న ఆహారం, నీరు, విద్యుత్ సదుపా యాలపై రియల్ టైంలో ఆరా తీసినట్లు చెప్పారు.

### 12 ప్రాంతాల్లో 217 మంది తెలుగువారు

ఢిల్లీలో ఉన్న కంట్రోల్ సెంటర్ ద్వారా టీడీపీ ఎంపీ సానా సతీ ష్, ఏపీ భవన్ అధికారి ఆర్.జె.శ్రీకాంత్ రియల్ టైంలో మాని టరింగ్ చేశారు. ఇప్పటికే మా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం 217 మంది ఆంధ్రులు 12 ప్రాంతాల్లో చిక్కుకుని ఉన్నారు. వీరం తా నేపాల్‌లోని హోటళ్లు, వేరే పట్టణాల్లో ఉన్నారు. ఇందులో సుమారు 173 మంది ఖాట్మండు, 22 మంది హిటోడా, 10 మంది పోక్రా, 12 మంది సిమికోట్‌లో ఉన్నారు. ఇందులో సుమారుగా 118 మంది మహిళలు, 98 మంది పురుషులు ఉన్నారు. అటు ఏపీ భవన్, ఇటు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు ఎంబీసీతో, ఇతర అధికారులతో నిరంతరం సంప్రదింపులు చేసినట్లు తెలిపారు.

### నేటి మధ్యాహ్నానికి రాష్ట్రానికి తీసుకొస్తాం

గురువారం మధ్యాహ్నానికి ఖాట్మండు నుంచి ఆంధ్రులను తీసుకువచ్చేందుకు ఏపీ ప్రభుత్వం ఏర్పా టు చేసిన ఒక ప్రత్యేక విమానం ఖాట్మండు వెళు తుంది. అక్కడి నుంచి వారిని మొదటి హాల్ట్ విశాఖ, రెండో హాల్ట్ కడపకు తీసుకువస్తాం. ఖాట్మండుతో పాటు సిమికోట్‌లో ఉన్న 12 మందిని ఉత్తరప్రదేశ్ సరిహద్దులో ఉన్న నేపాల్ గంజ్ ఎయిర్ పోర్ట్‌కు గురువారం ఉదయం తరలిస్తాం. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా వారు లక్నోకు వెళ్లి, అక్కడి నుంచి వారిని కమర్షియల్ ఫ్లైట్ ద్వారా రాష్ట్రానికి తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లుచేశాం. పోక్రాలో ఉన్న 10 మందిని రేపు ఉదయం ప్రత్యేక విమానం ద్వారా ఖాట్మండుకు తీసుకువచ్చి..అక్కడి నుంచి ఏపీ ప్రభు త్వం ఏర్పాటుచేసిన విమానం ద్వారా తిరిగి రాష్ట్రానికి వస్తారు. హిటోడాలో ఉన్న మరో 22 మంది రోడ్డు మార్గం ద్వారా బుధవారం రాత్రే బీహార్ సరిహద్దులోని రాక్సాల్‌కు చేరుకున్నారు. వారికి కావాల్సిన ఇమ్మిగ్రేషన్ ఏర్పాట్లు కూడా చేశాం. వీరి సంరక్షణను ఏపీ భవన్ చూసుకుంటోందని వివరించారు.

### క్షేమంగా ఇంటికి చేర్చే బాధ్యత ప్రభుత్వానిది

గురువారం ఉదయం 10 గంటలకు తిరిగి సమావేశం అవు తాం. ప్రతి ఆంధ్రుడు తిరిగి వచ్చేంత వరకు నిరంతరం పనిచే స్తాం. కేవలం విశాఖ, కడపకే కాదు.. ప్రభుత్వం అందరినీ వారి వారి నివాసాలకు క్షేమంగా చేర్చే బాధ్యత తీసుకుంటాం. విమా నాశ్రయంలో కూడా వారికి కావాల్సిన వాహనాలు ఏర్పాటు చేసి నేరుగా వారిని ఇంటివద్దకే చేర్చుతాం. ఇందుకోసం మేం అందరం వాట్సాప్ గ్రూప్ కూడా ఏర్పాటు చేసుకున్నాం. పరిస్థితిని ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాం. ప్రతి రెండు గంటలకు ఒకసారి ముఖ్య మంత్రికి పరిస్థితిని వివరించాం. గురువారం సాయంత్రం నాటికి అందరినీ క్షేమంగా ఇంటికి చేర్చే బాధ్యత ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది.

### మేం మాట్లాడాం

నేపాల్‌లో చిక్కుకున్న వారు మొదట కొంత ఆందోళనతో ఉన్నారు. మేం మాట్లాడిన తర్వాత కుదురుకున్నారు. అక్కడ నెలకొ న్న భయానక పరిస్థితులను వారంతా వివరించారు. ఏపీ నుంచి మేం 12 గ్రూపులతో నిరంతరం మాట్లాడుతూనే ఉన్నాం. ఏవైనా సమస్యలు ఉంటే మమల్ని సంప్రదించాలని చెప్పాం. ఆందోళన లేకుండా మేం చూసుకున్నాం. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడుతో కూడా దాదాపు 12 సార్లు మాట్లాడడం జరిగింది. కేబినెట్ భేటీకి ముందు కూడా సంప్రదిం చాను. ఆయన నేపాల్‌లో చిక్కుకున్న భారతీయులను తీసుకువచ్చే బాధ్యత తీసుకున్నారు. అక్కడ తెలుగువారిలో ప్రధానంగా విశాఖ నుంచి 42 మంది, విజయనగరం నుంచి 34 మంది, కర్నూలు నుంచి 22 మంది ఉన్నారని వివరించారు.

# ఫలించిన నారా లోకేష్ కృషి

- నేపాల్‌లో తెలుగువారిని రప్పించేందుకు ఏర్పాట్లు
- తొలివిడతగా బీహార్ బోర్డర్‌కు 22 మంది
- ఖాట్మండుకు ఏపీ నుంచి ప్రత్యేక విమానాలు
- నేడు రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు చర్యలు



అమరావతి(చైతన్యరథం): నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు పౌరులను తరలించేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉదయం నుంచి చేసిన ప్రయత్నాలు ఫలించాయి. నేపా ల్‌లోని 12 ప్రదేశాల్లో చిక్కుకున్న 217 మందిని సురక్షితంగా రాష్ట్రానికి తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. తొలివిడతగా నేపాల్ లోని హెటౌడా నుంచి 22 మంది తెలుగుపౌరులను సురక్షితంగా బీహార్ బార్డర్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేశా రు. మిలటరీ సాయంతో హెటౌడా నుంచి 58 కి.మీ దూరంలో ఉన్న బీహార్ బోర్డర్ మోతిహరికి తెలుగుపౌరులు బయలుదేరా రు. అక్కడి నుంచి రాష్ట్రానికి తరలించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. నేపాల్‌లో చిక్కుకున్న 217 మందిలో 118 మంది మహిళలు, 99 మంది పురుషులు ఉన్నారు. విశాఖపట్నం వాసులు 42 మంది, విజయనగరం 34 మంది, కర్నూలుకు చెందిన వారు 22 మంది కాగా, మిగిలిన వారు ఇతర జిల్లాలకు చెందిన వారు. తమను క్షేమంగా తరలిస్తున్న మంత్రి లోకేష్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. నేపాల్‌లో చిక్కుకున్న 217 మంది తెలుగు పౌరుల్లో 173 మంది ఖాట్మండు పరిసరాల్లోని హోటళ్లలో తలదాచుకున్నా రు. 22 మంది హెటౌడాలో (ప్రస్తుతం వీరు మిలటరీ సాయంతో బయలుదేరారు), 10 మంది ఖాఖ్మండుకు సమీపం లోని పోఖ్రాలో, 12 మంది సిమికోట్‌లో ఉన్నారు.

### రేపు ఖాట్మండు నుంచి ప్రత్యేక విమానం

ఖాట్మండు పరిసరాల్లో ఉన్న 173 మందిని తరలించేందుకు ఇండిగో-360 విమానం గురువారం ఉదయం 10 గంటలకు ఢిల్లీ నుంచి ఖాట్మండు చేరుకుంటుంది. ఖాట్మండులో రేపు కర్ఫ్యూ సడలించిన వెంటనే వీరందరినీ విశాఖపట్నం, విజయ వాడ తరలించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. ఏపీ భవన్ అధికారులు ఖాట్మండులోని తెలుగుపౌరులతో నిరంతరం సంప్ర దింపులు కొనసాగిస్తున్నారు. తెలుగుపౌరుల జాబితాను తయారు చేసి బోర్డింగ్ పాసులను సిద్ధం చేస్తున్నారు. నేపాల్ సైన్యంతో సమన్వయం చేసుకుని గురువారం ఉదయం హోటళ్ల నుంచి తెలుగు పౌరులను విమానాశ్రయానికి తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. సిమికోట్‌లో చిక్కుకున్న 12 మంది పౌరు లను బుద్ధ ఎయిర్ విమా నంలో ఉదయం 9 గంటలకు యూపీ సరిహద్దుల్లోని నేపాల్ గంజ్‌కి తరలించేందుకు ఏర్పాట్లు చేశా రు. ఒకవేళ విమానంలో తరలింపు సాధ్యం కాకపోతే హెలి కాప్టర్లను కూడా సిద్ధంగా ఉంచారు. పోఖ్రాలోని 10 మందిని 14 సీటర్ చార్టర్డ్ విమానం ద్వారా నేపాల్ గంజ్ తరలించేం దుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఇందుకు నేపాల్ వైమా నిక దళ అనుమతి కావాల్సి ఉంది. ఇందు కోసం సంప్రదింపు లు చేస్తున్నారు. నేపాల్ గంజ్ చేరాక వారందరినీ రోడ్డుమార్గం ద్వారా లక్నోకి తరలించేందుకు ఉత్తరప్రదేశ్ అధికారులతో సమన్వయం చేస్తున్నారు.

### 'జె గ్యాంగ్' ఫేక్ ప్రచారం జనం నమ్మలేదు: లోకేష్

అమరావతి (చైతన్య రథం): అనంతపురంలో నిర్వహించిన 'సూపర్ సెక్స్ -సూపర్ హిట్' విజయోత్సవ సభపై 'జె గ్యాంగ్ సాగించిన వ్యతిరేక విష ప్రచారం ఏమాత్రం ప్రభావం చూపించలేదని మంత్రి నారా లోకేశ్ అన్నారు. విజయోత్సవ సభకు వస్తేనే సంక్షేమ పథకాలు ఇస్తామని సమీప గ్రామాల్లో ప్రభుత్వం తరపున చాటింపు వేయించినట్టు వైకాపా నేతలు దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. కల్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండలం అచ్చంపల్లిలో వైకాపా నేతలే ఈ కుట్రకు తెరలేపి ఒక వీడియో ప్రచారం చేశారని చెప్పారు.

ఈ దుష్ప్రచారంపై వాస్తవాలు ఏంటని విచారిస్తే.. అసలు విషయం బయటపడిందన్నారు. వైకాపా నేతలు వారి పార్టీకి చెందిన ఓ కార్యకర్తతో దండోరా వేయించి ఆ వీడియోని సోషల్ మీడియాలో పోస్టు చేసి ప్రచారం చేసినట్టు వెల్లడైందని మంత్రి తెలిపారు. డ్వాక్రా మహిళలకు సమావేశానికి రాకపోతే జరిమానా విధిస్తారనే తప్పుడు ప్రచారం కోసం ఒక ఆడియోను సోషల్ మీడియాలో పోస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు చైతన్యవంతులయ్యారని, వైకాపా ఆటలు ఇక సాగవని మంత్రి నారా లోకేశ్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

# నేపాల్‌లో తెలుగువారిని సురక్షితంగా తీసుకురావాలి

- ఖాట్మండు నుంచి విశాఖకు ప్రత్యేక విమానం
- అధికారులకు మంత్రి నారా లోకేష్ ఆదేశం
- ఆర్టీజీఎస్ కేంద్రాన్ని సందర్శించి సీఎస్‌తో సమీక్ష
- నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారితో వీడియో కాల్
- ఏపీ భవన్, విదేశాంగ అధికారులతో సమన్వయం
- ప్రత్యేక కాల్ సెంటర్, ఏపీ భవన్‌లో హెల్ప్‌లైన్



అమరావతి: నేపాల్లో చిక్కుకున్న ఏపీ వాసులను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు మంత్రి నారా లోకేష్ చర్యలు చేపట్టా రు. సచివాలయంలో ఆర్టీజీఎస్ సెంటర్‌కు సీఎస్ విజయానంద్‌తో సందర్శించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. హెూం మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు ప్రజల సమాచారాన్ని అధికారులు లోకేష్‌కు వివరించారు. పలు వురు బాధితులతో మంత్రి వీడియో కాల్‌లో మాట్లాడారు. వారు అక్కడి పరిస్థితిని లోకేష్‌కు వివరించారు. నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా వెనక్కి తీసుకరావడమే ఏకైక అజెండా అని, ఈ మేరకు అధికారులు సమన్వయంతో వ్యవహరించి అవస రమైన చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని మంత్రి ఆదేశిం చారు. నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారు రాష్ట్రంలోని ఏయే ప్రాంతాలకు చెందిన వారు, వారి సమగ్ర వివరాలతో కూడిన సమాచారాన్ని సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రత్యేక కాల్ సెంట ర్, వాట్సాప్ నెంబర్లను అందుబాటులో ఉంచాలని, కలెక్టర్ల ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు.

## ఖాట్మండు నుంచి విశాఖకు ప్రత్యేక విమానం


నేపాల్‌లోని వివిధ ప్రాంతాల్లో చిక్కుకుపోయిన తెలుగు వారిని సురక్షితంగా తీసుకువచ్చేందుకు ఏపీ భవన్ అధికారి శ్రీకాంత్, రాష్ట్రానికి చెందిన సీనియర్ అధికారులు కార్తికేయ మిశ్రా, ముకేష్‌కుమార్ మీనా, కోన శశిధర్, అజయ్ జైన్, హిమాన్షు కుడా, జయలక్ష్మితో మంత్రి సమీక్షించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం సుమారు 240 మంది తెలుగు వారు నేపాల్ బిక్కుకున్నట్లు అధికారులు మంత్రికి తెలిపారు. నేపాల్ రాజధాని ఖాట్మండు విమానాశ్రయానికి సమీపంలోనే 165 మంది తెలుగు వారు ఉన్నారని తెలిపారు. గౌ శాలలో 90 మంది, పశుపతి నగరంలో 55 బపాల్లో 27, సిమిటికోట్ 12 మంది ఇతర ప్రాంతాల్లో మరికొంతమంది ఉన్నట్లు వెల్లడించారు. ఖాట్మండు నుంచి విశాఖకు ప్రత్యేక విమానం ఏర్పాటు చేసి వారిని రాష్ట్రానికి రప్పించాలని ఆదేశించారు. పత్రాలు పోగొట్టుకున్న వారికి తాత్కా లిక పాస్‌పోర్టులు జారీ చేయడం, ఖాట్మండు విమానాశ్రయం తిరిగి తెరిచిన తర్వాత విశాఖపట్నం లేదా విజయవాడకు విమానాలను ఏర్పాటు చేయడం, అవసరమైతే లక్నో, వారణాసి ద్వారా సరిహద్దు క్రాసింగ్‌లను ఉపయోగించడం వంటి చర్యలకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ల సమన్వయంతో సురక్షితంగా వారి జిల్లాలకు స్వస్థలాలకు తిరిగి పంపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించినట్లు చెప్పారు. ప్రతి నిమిషం పర్యవేక్షిస్తున్నామని, ప్రతి తెలుగు వ్యక్తిని తిరిగి తీసుకురావడం తమ బాధ్యత అని స్పష్టం చేశారు. బాధితులకు తక్షణ సాయం, తరలింపుపై అధికారులకు బాధ్యతలు అప్పగిం చారు. ప్రతి 2 గంటలకు బాధితుల క్షేమ సమాచారం తెలుసు కోవాలని స్పష్టం చేశారు. సాధ్యమైనంత త్వరగా ఏపీ వాసు లు రాష్ట్రానికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విదేశాంగ శాఖ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపు తున్నామని రాష్ట్ర అధికారులు మంత్రికి వివరించారు.


## బాధితులతో వీడియో కాల్

మరోవైపు నేపాల్‌లో చిక్కుకున్న పలువురు తెలుగు వారితో మంత్రి వీడియోకాల్లో మాట్లాడారు. మహిళలు సూర్యప్రభ, రోజారాణి అక్కడి పరిస్థితులను మంత్రికి వివరించారు. ముక్తినాథ్ దర్శనానికి వెళ్లి చిక్కుకున్నా మని విశాఖకు చెందిన సూర్యప్రభ తెలిపారు. హెూటల్ గది నుంచి బయటకు రావొద్దని.. ప్రతి 2 గంటలకు ఓసారి అధికారులు సంప్రదింపులు చేస్తారని లోకేశ్ సూచించారు. మంగళగిరికి చెందిన మాచర్ల హేమసుందర్ రావు, గ్రామర్ల నాగలక్ష్మితో మంత్రి మాట్లాడాడు. మంగళవారం తాము ప్రయాణిస్తున్న వాహనంపై ఆందోళనకారులు దాడి చేశారని బాధితులు తెలిపారు. ప్రస్తుతం పశుపతి ఫ్రంట్ హెూటల్లో తమతో పాటు 50 మంది తెలుగువారు ఉన్నట్లు మంగళగిరి వాసు లు లోకేష్‌కు వివరించారు. ఖాట్మండు ఎయిర్‌పోర్టుకు కిలోమీటరు దూరంలో తమ హెూటల్ ఉందన్నారు. ఆందోళన చెందవద్దని.. క్షేమంగా రాష్ట్రానికి తీసుకొస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. ఆహారం, నీరు, ఇతర సౌకర్యాలు అందుతున్నాయా అని బాధితులను వాక బు చేశారు. మంగళగిరి వాసులతో రాష్ట్ర వైద్య, మౌలిక సదుపా యాల సంస్థ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు టచ్‌లో ఉంటారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో సురక్షితంగా రాష్ట్రానికి తీసుకొస్తామని బాధితులకు లోకేష్ భరోసా ఇచ్చారు.

## ఆర్టీజీఎస్ కాల్ సెంటర్, ఏపీ భవన్‌లో హెల్ప్‌లైన్

నేపాల్‌లో ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, అక్కడి భారతీయుల సహాయార్థం భారత రాయబార కార్యాలయం (ఖాట్మండు): ప్లస్977 – 980 860 2881/ ప్లస్977 –981 032 6134 ఈ నెంబర్లకు సాధారణ కాల్స్‌తోపాటు వాట్సాప్‌లో కూడా సంప్రదించవచ్చని తెలిపారు. అలాగే ఏపీకి చెందిన వారు నేపాల్‌లో చిక్కుకుపోయి ఏదైనా అత్యవసర సహాయం లేదా ఇబ్బం దులు ఉంటే ఢిల్లీలోని ఏపీ భవన్: ప్లస్91 9818395787ను ఏర్పాటు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీజీఎస్(రియల్ టైమ్ గవర్నెన్స్) కూడా ప్రత్యేక కాల్ సెంటర్: 08632381000, ఎక్స్‌టెన్షన్ నెంబరు 8001, 8005కు ఫోన్ చేసి వివరాలు తెలు సుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఏపీఎన్ఆర్‌టీఎస్ 24/7 హెల్ప్‌లైన్ నెంబర్లు ఇచ్చింది. 0863 2340678, వాట్సాప్: ప్లస్91 8500027678, ఈ మెయిల్: helpline @apnrts.com, info@ apnrts.com లను సంప్రదించవచ్చని సూచించింది.





# డయేరియా బాధితులకు మెరుగైన చికిత్స

- వైద్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశం
- జీజీహెచ్‌ను సందర్శించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్

విజయవాడ(చైతన్యరథం): నగరంలోని న్యూ రాజరాజేశ్వరి పేట డయేరియా కేసుల నమోదుపై వైద్య ఆరోగ్య మంత్రి సత్యకు మార్ యాదవ్ బుధవారం ఆరా తీశారు. డయేరియా బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్షీశాను ఆదేశించారు. దాంతో కలెక్టర్ విజయవాడ జీజీహెచ్‌ను బుధవారం రాత్రి సందర్శించారు. ఆర్ ఆర్ పేటకు చెందిన 18 మంది విజయవాడ జీజీహెచ్‌లో వాంతులు విరేచనాలతో చేరి ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. వీరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, కోలుకుంటు న్నారని కలెక్టర్ మంత్రికి తెలిపారు. రంగు మారిన నీటిని సరఫరా చేస్తున్నారని బాధి తులు కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో తాగునీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తామని తెలిపారు. బాధితులు వాంతులు



విరేచనాలతో మంగళవారం రాత్రి నుంచి బుధవారం సాయం త్రం మధ్య విజయవాడ జీజీహెచ్‌లో చేరారు. ఓ వేడుక సందరంగా స్థానికులకు ఆహార పంపిణీ జరిగింది. ఆసుపత్రిలో చికిత్స కోసం చేరిన వారిలో కొంతమంది వేడుక సందర్భంగా తీసుకున్న ఆహారం అనంతరం వాంతులు, విరేచనాల బారిన పడినట్లు వైద్యులకు తెలిపారు. ఆర్ ఆర్ పేటలోనే ఓ పాఠశా లలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి బాధితులకు చికిత్స అందిస్తు న్నామని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి సుహాసిని తెలిపారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ ఎవిరావు మాట్లాడుతూ ఆసుపత్రి లో చేరిన వారి నుంచి సేకరించిన రక్త, మలమూత్రాల నమూ నాలను పరీక్ష చేయిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు అందిన 8 మల నమూనాల ఫలితాలు నెగెటివ్‌గానే వచ్చాయని చెప్పా రు. మరోవైపు సత్యనారాయణ పురానికి చెందిన ఓ మధ్య వయస్కురాలు దీర్ఘకాల వ్యాధులతో ఆసుపత్రిలో మంగళవారం మరణించారని చెప్పారు. ఈ మరణం కేసుకు న్యూ రాజరాజే శ్వరిపేట డయేరియా ఘటనకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

చైతన్యరథం



# సూపర్.. సూపర్.. సూపర్

- అనంతలో అదరహో అనిపించిన కూటమి బహిరంగ సభ
- 'సూపర్ సిక్స్.. సూపర్ హిట్' అంటూ మార్మోగిన నినాదాలు
- ప్రజా దీవెనలతో హిట్ కాంబినేషన్ కొనసాగుతుందని ప్రకటన
- జనసంద్రంగా మారిన అనంతపురం సభా ప్రాంగణం



అనంతపురం (చైతన్య రథం): కూటమి పార్టీలు తొలిసారిగా ఉమ్మడిగా అనంతపురంలో నిర్వహించిన సూపర్ సిక్స్– సూపర్ హిట్ విజయోత్సవ సభ అదరహో అనిపించింది. బహిరంగ సభకు భారీ సంఖ్యలో జనం, పార్టీల శ్రేణులు హాజరయ్యారు. ప్రజల ఆశీర్వాదంతో తమ హిట్ కాంబినేషన్ కొనసాగుతుందని కూటమి నేతలు సభావేదికగా ప్రకటించారు. అనంతపురంలోని ఇంద్రప్రస్తానగర్ వద్ద ఏర్పాటు చేసిన ఎన్డీఏ కూటమి 15 నెలల పాలనా విజయాలపై ఏర్పాటు చేసిన సూపర్ సిక్స్– సూపర్ హిట్ సభ బంపర్ హిట్టయ్యింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సహా టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు భారీ బహిరంగ సభకు హాజరయ్యారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు సభా వేదికపైకి వస్తూనే కూటమి అగ్రనేతలు చంద్రబాబు, పవన్‌కల్యాణ్, మాధవ్‌లు సూపర్ సిక్స్ జెండాలతో ర్యాంప్‌పైకి వెళ్లి పార్టీ శ్రేణులు, ప్రజలకు అభివాదం చేశారు. జెండాలు ఊపుతూ ఉత్సాహపరిచారు. ప్రతిగా ప్రజలు, పార్టీ శ్రేణులనుంచి అమితమైన స్పందన కనిపించింది. ఈలలు వేస్తూ, జై సీబీఎన్, పవన్ కల్యాణ్ అంటూ నినాదాలతో విజయోత్సవ సభా ప్రాంగణం మార్మోగింది. అనంతరం మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు రామరాజ్యం లక్ష్యంగానే కూటమి పరిపాలన సాగుతుందని ప్రకటించారు. సభా వేదికనుంచి ఆటో డ్రైవర్లకు ఊహించని కానుక ప్రకటించారు. దసరా రోజున ఆటో డ్రైవర్లందరికీ ఆర్థిక సాయం కింద రూ. 15 వేల రూపాయలు అందిస్తామని స్పష్టం చేశారు. ఏటా ఈ మొత్తం ఆర్థికసాయంగా వారికి అందుతుందని వరం ప్రకటించారు.

ఇక –రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుంచి బస్సులు, కార్లు, ఇతర వాహనాల్లో ప్రజలు, పార్టీల శ్రేణులు చేరుకోవడంతో పండుగ వాతావరణం నెలకొంది. సభా ప్రాంగణాన్ని తెదేపా, జనసేన, భాజపా జెండాలతో తీర్చిదిద్దారు. సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, బీజేపీ నేతలు కనిపించడంతో –కూటమి నిండుదనం కొట్టొచ్చినట్టు కనిపించింది. కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమావేశంలో నేతలు ఏకరువుపెట్టారు. 'సూపర్ సిక్స్– సూపర్ హిట్' నినాదాలతో సభా ప్రాంగణాన్ని కార్యకర్తలు హోరెత్తించారు.












# ఆర్థిక ఇబ్బందులున్నా..
# ఆగదు సూపర్ సిక్స్







- **అమలులో రాజీపడేది లేదన్న డిప్యూటీ సీఎం పవన్**
- **రాయల సీమను రతనాల సీమ చేయాలన్నదే సంకల్పమని వ్యాఖ్య**
- **సంపద సృష్టిస్తున్న ప్రభుత్వం మాది: పల్లా**
- **సూపర్ సిక్సే కాదు, సూపర్ సిక్సర్లే..: పీవీఎన్**
- **తక్కువ టైంలోనే సూపర్ హిట్ కొట్టాం: మంత్రి సవిత**

అనంతపురం (చైతన్య రథం): ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అనంతపురంలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన 'సూపర్ సిక్స్ –సూపర్ హిట్' బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని చెప్పారు. "ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్యబీమా కల్పించాం. ఒకేరోజు రికార్డుస్థాయిలో గ్రామసభలు నిర్వహించాం. కోటి మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టాం. శాంతి భద్రతలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నాం" అని తెలిపారు. రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకే కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు, ఒడిదుడుకులను తట్టుకుంటూ.. ప్రజలు బాగుండాలనే లక్ష్యంతో కలసికట్టుగా పని చేస్తున్నామన్నారు. పార్టీలు వేరైనా, ప్రజాశ్రేయస్సే ప్రధానంగా కూటమి కృషి చేస్తోందని వెల్లడించారు. ప్రతీ కుటుంబానికి 25 లక్షల రూపాయల మేర ఆరోగ్య బీమా కల సాకారం కానుందని వ్యాఖ్యానించారు. 2047 నాటికి రాష్ట్రాన్ని దేశంలో నెంబర్1 స్థానంలో నిలబెడతామని స్పష్టం చేశారు. శాఖాపరంగా 15 నెలల్లో అమలు చేసిన కార్యక్రమాలను పవన్ కల్యాణ్ వివరించారు.

### సంపద సృష్టిస్తున్న ప్రభుత్వం మాది: పల్లా

సంక్షేమంతో పాటు అభివృద్ధి, సంపద సృష్టిస్తున్న ప్రభుత్వం తమదని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు యాదవ్ తెలిపారు. 3 ప్రాంతాల్లో ఏవిధంగా చిచ్చు పెట్టాలన్నదే జగన్ ఆలోచనలని మండిపడ్డారు. సూపర్ 6 హామీలతోపాటు యువ గళంలో నారా లోకేశ్ ఇచ్చిన ప్రతీ హామీ అమలు దిశగా ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు.

### సూపర్ సిక్సే కాదు, సూపర్ సిక్సర్లే..: పీవీఎన్

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ వెల్లడించారు. సూపర్ సిక్స్ కార్యక్రమం ప్రతీ ఇంట్లో వెలుగులు నింపే కార్యక్రమన్నారు. మాతృ భాష పరిరక్షణ కోసం కూటమి ఎంత వరకైనా కృషి చేస్తుందని స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ అంటూ కేవలం ఆరు హామీలకే కూటమి పాలన పరిమితం కాలేదని, అనేక సిక్సర్లు కొట్టే దిశగా కూటమి పాలన పరుగులెత్తుతోందని వ్యాఖ్యానించారు. 20 లక్షలమందికి మించి ఉపాధి లభించేలా రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయన్నారు. త్వరలోనే రాయలసీమ ప్రాంతం సెమీ కండక్టర్ హబ్‌గా మారనుందని తెలిపారు. కేంద్రం తీసుకొచ్చిన నూతన జీఎస్టీ విధానం గేమ్ ఛేంజర్ కానుందని అన్నారు.

### తక్కువ టైంలోనే సూపర్ హిట్ కొట్టాం: మంత్రి సవిత

అనతి కాలంలోనే సూపర్ సిక్స్‌ని సూపర్ హిట్ చేసి చూపామని బీసీ సంక్షేమ మంత్రి సవిత స్పష్టం చేశారు. సూపర్ సిక్స్‌కు మించిన హామీలను ఇప్పటికే అమలు చేశామన్నారు. వైఎస్సార్సీపీ పుట్టుక, చరిత్రే అబద్ధం, జగనే ఓ పెద్ద అబద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తోందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కూటమి ప్రభుత్వం కల్పించిందన్నారు. పంచ భూతాలను సైతం గతంలో సైకో గ్యాంగ్ లూటీ చేసిందని ధ్వజమెత్తారు.

కరవు ప్రాంతాలు సస్యశ్యామలమయ్యాయని, కూటమి ప్రభుత్వం అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని టీడీపీ సీనియర్ నేత పరిటాల సునీత తెలిపారు. దీపం 2 ద్వారా ఉచిత గ్యాస్ సిలెండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పెన్షన్లు, ఉచిత బస్సు ప్రయాణం పథకాలు ఇంటింటా వెలుగులు నింపాయన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాని మోదీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రతీ పేదవాడికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువ నుంచి వచ్చిన నీటి ద్వారా రాయలసీమలోని కరవు ప్రాంతాలు సస్యశ్యామలం అయ్యాయని వ్యాఖ్యానించారు.

కరవును తరిమికొట్టిన నాయకుడు చంద్రబాబని రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ప్రశంసించారు. కూటమి ప్రభుత్వ 15 నెలల పాలనపై ఎన్డీయే విజయోత్సవ సభను రాయలసీమగడ్డపై అనంతపురం జిల్లాలో నిర్వహిస్తుండటం గర్వకారణమని ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి శుభసమయంలో 15 నెలల్లోనే 85 శాతం హామీలను అమలు చేసి చూపించిన నాయకుడు చంద్రబాబు అని గర్వంగా చెప్పుకుంటున్నామని కొనియడారు. రాయలసీమలో వెనకబాటుతనాన్ని, కరవును తరిమికొట్టిన నాయకుడు చంద్రబాబు అని గుర్తు చేసుకున్నారు. రాయలసీమలో మూడున్నర దశాబ్దాలపాటు వైఎస్సార్ ఫ్యాక్షన్‌ను ప్రోత్సహించి రాయలసీమ ప్రజలను కేవలం ఓట్ల కోసం ఉపయోగించుకున్నారని కాల్వ ఆరోపించారు. రాయలసీమ వెనకబాటు తనాన్ని పారద్రోలేలా చంద్రబాబు శ్రమించారని, ఆయన కృషి ఫలితంగా రాయలసీమలోని ప్రతి కుటుంబం ప్రగతిలో పయనిస్తోందని గుర్తు చేశారు. నేడు 3 వేల 873 కోట్లు ఖర్చు చేసి కుప్పానికి హంద్రీనీవా నీరు తరలించారని హర్షం వ్యక్తం చేశారు. సుమారు రాయలసీమలోని 4 జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు నీరు అందించి రైతులకు అండగా నిలిచారన్నారు.



# ఓపెన్ డిబేట్‌కు సిద్ధమా?

విజయవాడ (చైతన్య రథం): రైతాంగ అభివృద్ధి, వ్యవసాయ శాఖలో సంస్కరణలు, రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఓపెన్ డిబేట్‌కు సిద్ధమా? అని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వైసీపీ అధినేత జగన్‌కు సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వం రైతుల కోసం ఏం చేస్తుందో, వ్యవసాయ రంగంలో తీసుకొచ్చిన మార్పులేవో రాష్ట్ర ప్రజలముందు బహిర్గతం చేసేందుకు సిద్ధంగా ఉన్నామంటూ అచ్చెన్నాయుడు ప్రకటన విడుదల చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రైతులకు మోసపూరిత వాగ్దానాలు తప్ప ఇంకేమీ ఇవ్వలేదని, మద్దతు ధరలు కోతపెట్టి, ఇన్స్యూరెన్స్ డబ్బులు ఆపేసి, పంటలు అమ్మకానికి రాకుండా చేసిన వైసీపీ వైఫల్యాలను ప్రజలు మరచిపోలేదన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు తోడుగా నిలబడి విత్తనాల నుంచి పంట అమ్మకాల వరకు పూర్తి సహకారం అందిస్తోందన్నారు. ఎరువులు, విత్తనాలు సమయానికి అందిస్తూ, పంటలకు రుణ సౌకర్యం కల్పిస్తూ, రైతు కుటుంబాలను రక్షించేలా పథకాలను అమలు చేస్తోందన్నారు. దీనిపై ధైర్యముంటే జగన్ పబ్లిక్ డిబేట్‌కు రావాలని సవాల్ విసిరారు. ఎవరికి రైతులపట్ల నిజమైన నిబద్ధతుందో ప్రజలే తీర్పు చెబుతారని మంత్రి అచ్చెన్నాయుడు సవాల్ చేశారు.



- వ్యవసాయ, రైతాంగం అభివృద్ధిపై చర్చకు రావాలి?
- సవాల్ విసిరిన వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు
- ఎవరేం చేశారో.. ప్రజలముందే బహిర్గతం చేద్దాం..
- జగన్ పాలనలో రైతులు నరకం చూశారు
- కూటమిపై ఆరోపణలు.. జగన్ అక్కసుకు పరాకాష్ట
- రైతు పేరు చెప్పడానికే జగన్ అర్హుడు కాదు..
- రైతు కన్నీటిపై రాజకీయాలు చేసిన వ్యక్తి జగన్
- వైసీపీ పాలనలో రైతాంగాన్ని మోసం చేశారు..
- ఇప్పుడు అబద్ధాలు, ఆరోపణలతో పబ్బంగడుపుతున్నారు
- కూటమి ప్రభుత్వం ప్రతి అడుగులోనూ రైతు పక్షమే..
- రైతు కష్టం వృథాకాకుండా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్న మంత్రి

రైతాంగానికి ఊరట కల్పించే విధంగా అద్భుతమైన నిర్ణయాలు తీసుకుంటూ, ఎరువుల సరఫరా, పంట కొనుగోళ్లు, మద్దతు ధరలు, రుణమాఫీవంటి కీలక అంశాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వంపై జగన్ ఆరోపణలు చేయడం విచిత్రమని అచ్చెన్నాయుడు విమర్శించారు. ప్రజలకు అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్, తన ఐదేళ్ల పాలనలో రైతాంగాన్ని మోసం చేసి, నేడు తప్పుడు ఆరోపణలు చేసి మళ్లీ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రైతు సంక్షేమం అంటే జగన్‌కు ఏమాత్రం లక్ష్యంలేదని ఆయన పాలనలోనే స్పష్టమైందన్నారు. ఎరువుల కొరత, నల్లబజారు, కొనుగోలు కేంద్రాల వద్ద నిర్లక్ష్యం, పంట బీమా చెల్లింపులలో మోసాలు ఇవన్నీ జగన్ పాలనలోనే జరిగాయన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతుల కోసం రేయింబవళ్లు శ్రమిస్తుంటే, జగన్ మాత్రం ప్రతిదాన్నీ కుతంత్రం చేసి అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రైతుకు అందుతున్న ప్రతి సహాయం జగన్‌కు కంటగింపుగా మారిందని మంత్రి అన్నారు.

ధరల స్థిరీకరణ నిధి పేరిట 3 వేల కోట్లు ఏర్పాటు చేశామని, 7,800 కోట్లు ఖర్చు పెట్టామని జగన్ చెబుతున్నారు. అసలు మార్కెట్‌లో ధరలు పడిపోకపోయినా 7,800 కోట్లు ఎక్కడికి పోయాయి? రైతులకు ఒక్క పైసా ఉపయోగం లేకుండా ఆ డబ్బు ఎవరెవరి జేబుల్లోకి వెళ్లింది? ఇవన్నీ పచ్చి అబద్ధాలు. వైసీపీ హయాంలో రైతుల ఉత్పత్తుల కొనుగోలు అనే మాటే లేదు. నిజంగా కొనుగోలు చేసి ఉంటే ఏ రైతు నుండి, ఏ పంటను, ఏ ప్రాంతంలో కొనుగోలు చేశారో కాగితాలతో చూపించగలరా? లేకపోతే అబద్ధాల గజిబిజి నుంచి బయటపడగలరా?" అని సవాల్ విసిరారు. హెచ్‌డి బర్లీ పొగాకు ధర పడిపోతే 271 కోట్లు వెచ్చించి 20,000 మిలియన్ కిలోలు కొనుగోలు చేసేందుకు నిర్ణయించి, ఇప్పటికే 16,000 మిలియన్ కిలోలు కొనుగోలు చేసామని తెలిపారు. ఇంకా మిగిలిన 4000 మిలియన్ కిలోలను కూడా కొంటామని, ఇంకో 60వేల మిలియన్ కిలోలను ప్రైవేట్ వర్తకుల ద్వారా కొనుగోలు చేయించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మూడు సందర్భాలలో టొమాటో ధర పడిపోతే, 4599 మెట్రిక్ టన్నుల టొమాటో పంటను కొనుగోలు చేసి 11.25 కోట్లు రైతులకు చెల్లించామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

"ఉల్లి ధరల విషయంలో మీరు మొసలి కన్నీరు కారుస్తున్నారు. మా ప్రభుత్వం మద్దతు ధరగా రూ.1200 ప్రకటించింది. కానీ మీరు ఒకవైపు రూ.1200 మద్దతు ధర అని చెబుతారు, మరోవైపు రూ.300కే కొనుగోలు జరుగుతోందని అంటారు. అసలు మద్దతు ధర విధానం తెలుసా? తెలుసుకునే తెలివి ఉన్నదా? మద్ధతు ధర కన్నా మార్కెట్‌లో అమ్ముడుపోయినటువంటి విలువ తగ్గితే ఆ వ్యత్యాసాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుంది. మార్కెట్‌లో రూ.300 ట్రేడ్ అయితే మిగతా రూ.900 ప్రభుత్వం చెల్లిస్తుంది. ఈ ప్రాథమిక జ్ఞానం కూడా లేని మీరు అసలు మాజీ ముఖ్యమంత్రివేనా?" అని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో రైతుల ధాన్యం కొనుగోలు చేసినా డబ్బులు ఇవ్వలేదు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బకాయిపడ్డ నగదును రైతులకు అందచేశామని, రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి, 24 గంటల్లోపే నగదు రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత మాది అని మంత్రి గుర్తుచేశారు. 2016లో ఉల్లి ధరలు పడిపోతే 7723 మంది రైతులనుండి 2.77 లక్షల క్వింటాళ్ళు కొనుగోలు చేసి రూ.7కోట్లు రైతులకు చెల్లించామన్నారు. 2018లో మరొకసారి 9740మంది రైతుల నుండి 3.48 లక్షల క్వింటాళ్ళ ఉల్లి కొనుగోలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. 2020 సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వంలో ఉల్లి ధరలు పడిపోతే, నామ మాత్రంగా క్వింటాకి రూ.770/-లు మద్దతు ధర ప్రకటించి, ఏ ఒక్కరి దగ్గరా ఉల్లి కొనుగోలు చేయకుండా, రైతులను మోసం చేసారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం క్వింటాకి రూ.1200/-లు మద్దతు ధర ప్రకటించి, ఇచ్చిన మాటకు కట్టుబడి, అదే ధరకు ఉల్లి కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.

కోకో ధరలు పడిపోతే 3776 మంది రైతుల నుండి కేజీకి రూ.50/- అదనంగా ఇచ్చి కొనుగోలు చేసాము. ఇందుకుగాను 11.8 కోట్లు చెల్లించాము. తోతాపురి మామిడి ధర పడిపోతే, 51వేలమంది రైతుల నుండి 4.3 లక్షల టన్నుల మామిడి కొనుగోలు చేసి కేజీకి రూ.4/-లు చొప్పున రూ.171 కోట్లు చెల్లించాము. గత ఏడాది కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మిర్చికి క్వింటాకి రూ.11,781 మార్కెట్ జోక్యపు ధరను కల్పించాము. ప్రభుత్వం నుండి హామీ లభించటంతో మార్కెట్లో మిర్చి ధర స్థిరీకరించబడి రూ.11,781కంటే అధికంగా ట్రేడ్ అయింది. 2017లో మిర్చి ధరలు పడిపోతే ప్రభుత్వం 55 వేల మంది రైతులకు క్వింటాకి రూ.1500 చొప్పున రూ.130 కోట్లు చెల్లించాము. అదే మీ ప్రభుత్వం హయాంలో 2020లో మార్కెట్ ధర రూ.12000 ఉంటే మద్దతు ధర ప్రకటించి కొనడానికి ఒక్క పైసా కూడా కేటాయించలేదని దుమ్మెత్తిపోశారు.

కేంద్ర ప్రభుత్వం యూరియా వాడకాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని చెప్పటం వలన, పక్క రాష్ట్రాలలో యూరియా కొరత వలన పలు రాష్ట్రాలలో ఆందోళనలను చేయడం వలన ఏపీలోనూ యూరియా దొరకదని భయంతో మూడు సీజన్లకు వాడాల్సిన యూరియాను ఒకేసారి రైతులు కొనుక్కోవాలన్న అభద్రతాభావం, యూరియా దొరకటం లేదని ఫేక్ ఫోటోలు పెట్టి రైతులు అదే నిజమనుకొని రబీ సీజన్‌కు కావల్సిన యూరియాను ముందుగానే కొనుక్కొవాలని భయాన్ని వైసీపీ నేతలు సృష్టించారు. ఇటీవల ఒక నెల డ్రై స్పెల్ రావడం తరువాత విస్తారంగా ఒకేసారి వర్షాలు కురవడం వలన ఆగస్ట్ నెలలో ఒకేసారి రాష్ట్రవ్యాప్తంగా వరి పంటను వేయడంతో ఒక 10 రోజులు రైతులు యూరియా దొరకదని భయభ్రాంతులకు గురయ్యేలా వైసీపీ వాతావరణాన్ని సృష్టించారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వద్ద రాష్ట్రానికి రావలసిన కేటాయింపు యూరియాకంటే అధిక మొత్తంలో యూరియాను కేటాయించుకొని జిల్లాలకు సరఫరా చేసి రైతులకు యూరియాను అందుబాటులో ఉంచామన్నారు. నేటికి యూరియా కొరత తీరిపోయింది. రబీ సీజన్‌కు కావల్సిన 9.3 లక్షల మెట్రిక్ టన్నులను ముందస్తుగానే సిద్ధం చేసుకోవడం జరుగుతుంది. ఎరువులను బ్లాక్ మార్కెట్‌కు తరలించే ఉద్ధేశం కూటమి ప్రభుత్వానికి లేదు, గతంలో వైసీపీ నేతలు బ్లాక్‌మార్కెట్‌కు యూరియాను తరలించడంతో అందరూ అదే విధంగా వ్యవహరిస్తారని భావించడం వారి అజ్ఞానానికి నిదర్శనమని అన్నారు. ఈ ప్రభుత్వ కాలంలో సహకార సంస్థలకు 70శాతం, ప్రైవేట్ వ్యాపారులకు 30శాతం యూరియా కేటాయింపులు జరిపాం. గత ప్రభుత్వంలో 50-50 శాతం నిష్పత్తిలో యూరియాను పంపిణీ చేసి బ్లాక్ మార్కెట్‌ను ప్రోత్సహించారని దుయ్యబట్టారు.

రాష్ట్రంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అక్రమంగా తరలిస్తున్న యూరియాను కట్టడి చేసి, నిందితులను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేస్తున్నామని... ఆయా చిత్రాలను తన సొంత పత్రికలో వేసుకొని ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నం చేయడం విచిత్రంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు పారదర్శకంగా ఎరువులు పంపిణీ జరిగేలా చర్యలు చేపడుతుంటే అబద్ధపు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకోవడం జగన్ వంకర బుద్ధికి నిదర్శనమని మంత్రి అచ్చెన్న ఎద్దేవా చేశారు. వైసీపీ నేతలు నిన్న చేపట్టిన అన్నదాత పోరులో రైతులేలేరని, రైతులు జగన్‌ను, వైసీపీని మర్చిపోయారన్నారు. గత ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం ఎక్కడుందని, ఎవరైనా ఏ విషయంపైనా ప్రశ్నిస్తే వారిపై తప్పుడు కేసులు బనాయించి జైల్లో వేయడం, లేదా విచక్షణారహితంగా దాడులు చేయడం ఆ కారణంచే ఎవరు బయటకు వచ్చి వారి గొంతును వినిపించుకునే వారుకాదని, నేడు స్వేచ్ఛగా ప్రజలు జీవిస్తున్నారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు తూఛ తప్పకుండా అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వ పాలనను చూసి తట్టుకోలేక కుళ్లికుళ్లి ఏడుస్తున్న జగన్ హంద్రీ-నీవా కాలువలో దూకితేనైనా.. ఆయనకు, వైపీపీకి మోక్షం లభిస్తుందని అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు.

## వైసీపీకి రైతులపై మాట్లాడే అర్హత లేదు

**- జ్యోతుల నవీన్ కుమార్**



ఉనికికి ఫేక్ డ్రామాలు చేస్తున్న వైసీపీకి రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని టీడీపీ నాయకుడు జ్యోతుల నవీన్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట కాలువల్లో పూడిక తీయని, పొలాల్లో అడుగుపెట్టని వైసీపీ నేతలు ఇప్పుడు రైతు సంక్షేమంపై నాటకాలు వేయడం విచిత్రమన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 80,503 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని, త్వరలో మరో 30 వేల టన్నుల యూరియా వస్తుందన్నారు. రూ.250కి 45 కేజీల బస్తా యూరియా రైతులకు లభిస్తోందని, రూ.1,900 సబ్సిడీ కేంద్రం ఇస్తోందని తెలిపారు.

అన్నదాత సుఖీభవ కింద రూ.3,200 కోట్లు, ధాన్యం కొనుగోలుకు రూ.13,500 కోట్లు జమ చేసిన కూటమి ప్రభుత్వం, రైతుల వెంటే ఉందన్నారు. రైతుల బాధలు తెలియని వైసీపీ కార్పొరేట్ డ్రామాలు చేసి మోసపు ప్రదర్శనలు ఇస్తోందని మండిపడ్డారు. ప్రతిపక్ష హోదా కోసమే ఈ నాటకాలన్నీ అని ప్రజలు గుర్తించారన్నారు.

## తప్పుడు ప్రచారాల వైసీపీ

**- మంత్రి నారాయణ**



అమరావతి (చైతన్య రథం): కూటమి ప్రభుత్వంపై జగన్, వైకాపా నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి నారాయణ విమర్శించారు. వారి మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. తాము 90 శాతం హామీలు అమలు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. అందుకే అనంతపురంలో నిర్వహిస్తున్న 'సూపర్ సిక్స్ -సూపర్ హిట్' సభ కనీవినీ ఎరుగని రీతిలో సాగిందని, కూటమి పాలనపై నమ్మకం, సంతోషంతో ప్రజలు లక్షలాదిగా తరలి వచ్చారని అన్నారు. చంద్రబాబు సమర్థ నాయకుడు కాబట్టే జగన్ చేసిన అప్పుల్ని తీర్చడంతోపాటు సంక్షేమం అందిస్తున్నారని నారాయణ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.



విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 22 నుండి జరిగే శరన్నవరాత్రి వేడుకలకు హాజరుకావాలంటూ ఆలయ ఇఓ, ఇతర అధికారులు బుధవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానందకు ఆహ్వానపత్రం అందిస్తున్న దృశ్యం

# ఓర్వకల్లు రాక్‌గార్డెన్‌కు కొత్త సొబగు

***శ్రీశైలం, అహోబిలం, బెలూం గుహలు, యాగంటిలను కలుపుతూ టూరిజం సర్క్యూట్ : పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి***

అమరావతి/ కర్నూలు (చైతన్య రథం): కర్నూలు జిల్లా ఓర్వకల్లులో సహజ సిద్ధంగా ఏర్పడిన ప్రఖ్యాత రాక్‌గార్డెన్ అద్భుత ప్రకృతి సౌందర్యానికి ఆలవాలంగా నిలుస్తోందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారి సహాయార్థం మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటైన మానిటరింగ్ కోసం విజయవాడ కంట్రోల్ రూమ్‌కు వెళ్లాలన్న డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు అనంతపురంనుండి విజయవాడ వస్తూ మార్గమధ్యలో కర్నూలు చేరుకున్న మంత్రి దుర్గేష్ ఫ్లైట్‌కు సమయం ఉండటంతో సమీపంలోని ఓర్వకల్లు రాక్ గార్డెన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రాక్‌గార్డెన్‌లో కలియ తిరిగారు. హరిత రిసార్ట్స్‌ను, హరిత రెస్టారెంట్‌ను పరిశీలించారు. అక్కడి అధికారులతో, సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. ఏపీలో ప్రధానంగా కర్నూలు పరిసర ప్రాంతాల్లో ముఖ్యమైన పర్యాటక ప్రదేశాల్లో రాక్‌గార్డెన్ ఒకటన్నారు. ఇక్కడ సహజ సిద్ధమైన కొండల మధ్యఉన్న రాతివనం, చెరువు, లక్షల ఏళ్లక్రితం ఏర్పడిన వివిధ ఆకృతులతో కూడిన రాళ్లు పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయన్నారు. ఓర్వకల్లులో హరిత



రిసార్ట్స్ అద్భుతంగా ఉందని ప్రశంసించారు. ఇక్కడి సహజ సిద్ధ నిర్మాణాలు, కట్టడాలు రాష్ట్ర గొప్పతనాన్ని చాటి చెబుతున్నాయన్నారు. ఓర్వకల్ ఎయిర్ పోర్టుతో స్థానిక పర్యాటక ప్రదేశాలకు అనుసంధానం పెరిగిందన్నారు. ప్రపంచ పర్యాటకులు సైతం ఓర్వకల్లు రాక్‌గార్డెన్ సందర్శించేలా అభివృద్ధి చేస్తామని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. కర్నూలు, నంద్యాల జిల్లాలోని శ్రీశైలం, అహోబిలం, బెలూం గుహలు, యాగంటి తదితర ప్రదేశాలను కలుపుతూ టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తామన్నారు. స్థానికంగా బాహుబలి, డాకు మహారాజ్ తదితర సినిమా షూటింగులు జరిగాయని, రానున్న రోజుల్లో మరిన్ని షూటింగ్‌లు జరుగుతాయన్నారు. సీఎం చంద్రబాబునాయుడు చొరవతో, కేంద్ర సహకారంతో ఓర్వకల్లులో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకానుందని.. తద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా వెల్లడించారు.

అనంతరం నేపాల్‌లో చిక్కుకున్న ఏపీ వాసులను రక్షించేందుకు ఇప్పటికే ఏపీ ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందన్నారు. నేపాల్‌లో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో తెలుగువారికి అండగా నిలవాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించినట్టు తెలిపారు. తెలుగు ప్రజల భద్రత తమకు ముఖ్యమన్న మంత్రి దుర్గేష్.. తెలుగు ప్రజలను వీలైనంత త్వరగా సురక్షితంగా ఏపీకి తీసుకురావడానికి అవసరమైన రక్షణ, సహాయ కార్యకలాపాలను మంత్రి లోకేష్‌తో కలిసి సమన్వయం చేస్తానని ఈ సందర్భంగా వెల్లడించారు.

## నేపాల్‌లో చిక్కుకున్నవారిని సురక్షితంగా తీసుకొస్తాం

- **మంత్రి లోకేష్ సారథ్యంలో రెస్క్యూ ఆపరేషన్**
- **ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తున్నాం**
- **కుటుంబ సభ్యులు ఆందోళన చెందవద్దు**
- **ప్రవాసాంధ్రుల మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

అమరావతి (చైతన్య రథం): నేపాల్‌లో కొనసాగుతున్న అశాంతి, అలజడుల మధ్య చిక్కుకున్న తెలుగు పౌరులను తిరిగి స్వస్థలాలకు తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం శక్తివంచనలేకుండా పనిచేస్తుందని ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్ర సచివాలయంలోని రియల్-టైమ్ గవర్నెన్స్ సొసైటీ కంట్రోల్ రూమ్, ఢిల్లీలోని ఏపీ భవన్, విదేశాంగ మంత్రిత్వ శాఖ మరియు పౌర విమానయాన అధికారులతో సమన్వయం చేస్తున్నామన్నారు.

మంత్రి లోకేష్ నిర్వహిస్తోన్న రెస్క్యూ టీంలో హోం, పర్యాటక మంత్రులతోపాటు మంత్రి శ్రీనివాస్ భాగస్వాములయ్యారు. సుమారు 300మందికి పైగా ఏపీ నివాసితులు నేపాల్‌లో వివిధ ప్రాంతాల్లో చిక్కుకున్నట్లు సమాచారం ఉందని మంత్రి శ్రీనివాస్ తెలిపారు. చైనా సరిహద్దుకు సమీపంలోని పింగల్‌స్థాన్‌లో



90మంది, పశుపతిలో 55మంది, బఫల్‌లో 27 మంది, సిమికోట్‌లో 12మంది ఉన్నట్లు తెలిసిందన్నారు. పరిస్థితులు అనుకూలించిన తర్వాత వారిని స్వస్థలాలకు తరలించేందుకు వీలుగా వారి ఖచ్చిత సమాచారాన్ని సేకరిస్తున్నామన్నారు. ప్రతి రెండు గంటలకు ఆర్టీజీఎస్‌తో తాము సమాచారాన్ని తీసుకుంటున్నామని తెలిపారు. అక్కడ చిక్కుకున్న వారందరూ దయచేసి ఇంట్లోనే ఉండాలని, ఫోన్ బ్యాటరీలను జాగ్రత్తగా చూసుకొని ఫోన్ కాల్‌కు అందుబాటులో ఉండాలని సూచించామన్నారు. అక్కడ చిక్కుకున్నవారి కుటుంబీకులు అధైర్య పడొద్దని, ప్రభుత్వం అందరినీ తమ స్వస్థలాలకు తీసుకొస్తుందని భరోసా ఇచ్చారు. నేపాల్‌లో చిక్కుకున్న వారితో ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ క్షేమసమాచారాన్ని తెలుసుకుంటూ పరిస్థితులకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నామన్నారు. పత్రాలు పోగొట్టుకున్న వారికి తాత్కాలిక పాస్‌పోర్ట్‌లు జారీ చేసి ఖాఠ్మండు విమానాశ్రయం తిరిగి తెరిచిన తర్వాత విశాఖపట్నం లేదా విజయవాడకు విమానాలను ఏర్పాటు చేయడం లేదా అవసరమైతే లక్నో మరియు వారణాసి ద్వారా సరిహద్దు క్రాసింగ్‌లను ఉపయోగించడంవంటి ఎటువంటి పరిస్థితికైనా సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించామని, ప్రతి పౌరుడిని స్థానిక కలెక్టర్ల సమన్వయంతో సురక్షితంగా ఆంధ్రప్రదేశ్‌లోని ఆయా జిల్లాలలో స్వస్థలాలకు తిరిగి పంపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని మంత్రి శ్రీనివాస్ చెప్పారు. వారి కుటుంబాలు సమాచారం పొందడానికి ప్రత్యేక హెల్ప్‌లైన్ (9818395787) ఏర్పాటు చేశారని, ఏపీ భవన్‌నుంచి వివరాలను సేకరించి పౌరులను ఎప్పటికప్పుడు సంప్రదిస్తూనే ఉన్నామని తెలిపారు. సున్నితమైన ఈ పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని మంత్రులు, అధికారుల కమిటీ అనుక్షణం పర్యవేక్షిస్తున్నామని ప్రతి తెలుగు వ్యక్తిని తిరిగి తీసుకురావడం ప్రభుత్వ బాధ్యతగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.

## దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్రపై ఉపరితల ఆవర్తనం

**- పలు జిల్లాల్లో మోస్తరునుంచి భారీ వర్షాలు**



దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర ప్రాంతాలలో సముద్ర మట్టానికి సగటున 3.1 కి.మీ ఎత్తువరకు ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. దీంతో, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో మోస్తరునుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంటుందన్నారు. బుధవారం సాయంత్రం 5 గంటలనాటికి అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో 61మిమీ, యలమంచిలిలో 60.2మిమీ, తూర్పుగోదావరి జిల్లా పైడిమెట్లలో 49.5మిమీ, నంద్యాల జిల్లా ముత్యాలపాడులో 49మిమీ, అనకాపల్లి జిల్లా చోడవరంలో 48.2మిమీ వర్షపాతం నమోదైందన్నారు.

# సాంకేతికతను అందిపుచ్చుకోండి

- **అందుబాటులోకి అధునాతన శస్త్ర చికిత్సలే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం**
- **నాక్ పీర్ టీమ్ ఛైర్మన్ డాక్టర్ తుమ్మలూరి శిద్ధయ్య పిలుపు**

విజయవాడ (చైతన్య రథం): మారుతున్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని వైద్యవిద్యలో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పడమే లక్ష్యంగా డాక్టర్లంతా కృషిచేయాలని వెంకటేశ్వర యూనివర్సిటీ విశ్రాంత రిజిస్ట్రార్, ఏఐసిటిఇ ఎక్స్‌పర్ట్ మెంబర్, నాక్ పీర్ టీమ్ చైర్మన్ తుమ్మలూరి శిద్ధయ్య సూచించారు. విజయవాడలోని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలోని సెమినార్ హాల్లో 'అధునాతన టెక్నాలజీ- వైద్య విద్యలో అన్వయింపు -జాతీయ విద్యావిధానం'పై బుధవారం ఆన్‌లైన్ సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని మెడికల్ కళాశాల ప్రిన్సిపాళ్లు, ఇతర కళాశాల నిర్వహణ మండలి ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సెమినార్‌లో ముఖ్యఅతిథిగా తుమ్మలూరి సిద్ధయ్య మాట్లాడుతూ కృత్రిమమేధ, ఎఐ టూల్స్ వంటివి ఉపయోగించుకుని సులభంగా వైద్య సేవలు అందించే సృజనాత్మక టెక్నాలజీ ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి వచ్చిందన్నారు. గతంతో పోలిస్తే నేడున్న టెక్నాలజీ ప్రభావంతో వైద్య విద్యలో సరికొత్త పద్ధతులు, చికిత్సలు, పాటించాల్సిన విషయాలపై అవగాహన పొందడానికి వైద్య విజ్ఞాన సంపద కూడా అందుబాటులో ఉందన్నారు. అందువల్ల



ఆయా టెక్నాలజీ, వైద్య పద్ధతులను ప్రతిఒక్కరూ అందిపుచ్చుకోవటం ద్వారా రోగులకు మెరుగైన, నాణ్యమైన, వేగవంతమైన చికిత్సలు చేయటానికి అవకాశం ఉందన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా వైద్య కళాశాలల్లో ల్యాబ్స్, ఆపరేషన్ థియేటర్లు, ఇతర మౌలిక వసతులు పెంచుకోవటం ద్వారా రోగులకు మంచి సాంత్వన ఇచ్చే అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అధునాతన శస్త్ర చికిత్సలు ఎక్కువ మందికి అందుబాటులోకి తీసుకురావడం, ప్రజలకు వైద్యసేవలు చేరువగా తీసుకురావడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యంగా కృషిచేస్తున్నాయన్నారు. జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసి) కూడా ఆ దిశగా కృషిచేస్తోందన్నారు. వైద్య విద్య పూర్తి చేసుకుని కళాశాల నుంచి బయటకు వచ్చే సమయానికి పూర్తి నైపుణ్యంతో వైద్య విద్యార్థి ఉండేలా చూడటమే అందరి లక్ష్యంగా ఉండాలని సూచించారు. రోగులతో వైద్యుడు వ్యవహరించాల్సిన తీరుతోపాటు నైతికతను ఒక అంశంగా వైద్యవిద్యలో చేర్చారని గుర్తుచేశారు.

**ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులు కాపాడుకోవాలి**

దేశంలోని అత్యుత్తమ వైద్య కళాశాలలకు నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) ర్యాంకులు ఇస్తుందని వాటిని కాపాడుకోవాలని శిద్ధయ్య సూచించారు. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలోని యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ హాలులో 'ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్' అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. దేశవ్యాప్తంగా ర్యాంకింగ్‌లు ఇస్తారనీ, మెడికల్ కాలేజీలు మంచి ర్యాంకింగ్ వచ్చేలా కృషిచేయాలని కోరారు. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ మెడికల్ కళాశాలలు వైద్య విద్యలో నాణ్యతా ప్రమాణాలు పాటించటం ద్వారా మంచి ర్యాంకింగ్‌లు సాధించటంతోపాటుగా కాపాడుకునేందుకు కృషిచేయాలని కోరారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ వి రాధికారెడ్డి మాట్లాడుతూ మెడికల్ కళాశాలల యాజమాన్యాలు మంచిర్యాంకులు సాధించేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ అండ్ డీ డైరెక్టర్ డాక్టర్ సూర్యప్రభ, పబ్లికేషన్స్ డైరెక్టర్ డాక్టర్ సుధ, రీసెర్చ్ విభాగం కమిటీ సభ్యులు డాక్టర్ తుమ్మల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తుమ్మలూరి శిద్ధయ్యను ఘనంగా యూనివర్సిటీ తరపున సత్కరించారు.

# మెడికల్ కాలేజీలకు ఏం చేశారు?

- జగన్‌కు మంత్రి సత్యకుమార్ కౌంటర్
- కేవలం ఏడాదిలో రూ.7000 కోట్లు
- ఖర్చు చేయాలనడం సబబా?
- నాలుగేళ్లలో రూ.1450 కోట్లే ఖర్చు చేసిన
- మీకో ధర్మం, మాకో ధర్మమా?
- 2024-25 ప్రవేశాలకు పాడేరు కాలేజీకి
- ఎన్ఎంసీ కేవలం 50 సీట్లకే ఎందుకు కుదించింది?
- ఆరోగ్య బీమా పథకంపైనా దుష్ప్రచారం సిగ్గుచేటు
- మీ హయాంలోనే రూ.2,500 కోట్ల బకాయిలు
- మిమ్మల్ని 11 సీట్లతో ఎందుకు ఓడించారో చెప్పాలి
- విషప్రచారంపై ఘాటుగా సమాధానం



అనంతపురం (చైతన్యరథం): అనంతపురంలో జరుగుతున్న కూటమి ప్రభుత్వం 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' సభ నుంచి ప్రజల దృష్టిని మరల్చే కుట్రలో భాగంగా జగన్‌రెడ్డి మీడియా సమావేశంలో ప్రభుత్వంపై బురదజల్లుతూ విష ప్రచారాన్ని అలవా టుగా కొనసాగించారని వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి భారీఎత్తున అభివృ ద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చెప్పిన మేరకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తుండడంతో వెన్నులో వణుకు పుట్టి జగన్‌రెడ్డి అసత్యాల కు, విష ప్రచారానికి దిగజారారని, ప్రజలు ఆయన వ్యాఖ్యలు పట్టించుకోరని మంత్రి స్పష్టం చేశారు. ప్రత్యేకంగా పిపిపి విధా నంలో నూతన వైద్య కళాశాలల నిర్మాణం, హైబ్రిడ్ విధానం లో అందరికీ ఆరోగ్య బీమా పథకాలపై జగన్ రెడ్డి వ్యాఖ్యలను, ఆరోపణలను మంత్రి తీవ్రంగా ఖండించారు. ఈ విషయాలకు సంబంధించి సోదాహరణంగా మాజీ ముఖ్యమంత్రిని ఆయన నిలదీశారు.

**మీకో నీతి..మాకో న్యాయమా?**

పిపిపి విధానంలో వైద్య కళాశాలల నిర్మాణంపై జగన్ దుష్ప్రచారంపై తీవ్ర ఆక్షేపణ తెలిపారు. ఈ విషయంపై జగన్ నిర్వాకాలను వెల్లడిస్తూ కేవలం ఆయన వైఖరి వల్లనే కొన్ని నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను పీపీపీ పద్ధతిలో చేపట్టాల్సి వచ్చిందని తెలిపారు. తన పాలనలో నాలుగేళ్లలో కేవలం రూ.1450 కోట్లు మాత్రమే వ్యయం చేసిన జగన్‌రెడ్డి..మొత్తం ఖర్చు అంచనాలో మిగిలిన రూ.7000 కోట్లను 2024 జూన్‌లో అధికారంలోకొచ్చిన కూటమి ప్రభుత్వం కేవలం మొదటి ఏడాలోనే చేయాలనడం తనకో నీతి...ఇతరులకు మరొకటి అన్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు. 2023-24లో మొదటి దశలో ఎంబీబీ ఎస్ ప్రవేశాలు జరిగిన 5 కాలేజీలకు ఒక్కో కాలేజీలో 150 ప్రవేశాలకు అనుమ తించిన జాతీయ వైద్య సంఘం(ఎన్ఎంసీ), 2024-25లో పాడేరు కాలేజీలో ప్రవేశాలను కేవలం 50కే కుదించడానికి కారణలేమిటో జగన్‌రెడ్డి వివరించకపోవడంపై మంత్రి నిలదీశారు. పూర్తిస్థాయి లో ప్రతిపాదనల మేరకు ప్రవేశాలను ఎన్ఎంసీ అనుమతించక పోవడానికి ప్రమాణాల మేరకు అవసరమైన మౌలిక వసతుల కల్పన 2023-24లో జరగకపోవడమే ప్రధాన కారణమని వివరి స్తూ...దీనికి బాధ్యులెవరని మంత్రి ప్రశ్నించారు.

**ఆ కాలేజీలపై వివక్ష ఎందుకు?**

జగన్ నిర్వాకంతో రాష్ట్రం 2024-25లో ఒక పాడేరు కాలేజీలోనే 100 ఎంబీబీఎస్ ప్రవేశాలను కోల్పోవడం అప్పటి పరిస్థితులకు అద్దం పట్టిందని...ఈ విషయంలో జగన్‌రెడ్డి పూర్తి దోషిగా నిలబడ్డారని స్పష్టం చేశారు. 2024-25లో ప్రవేశాలు జరగాల్సి ఉన్న పులివెందుల, మార్కాపురం, మదనపల్లి, ఆదోని కాలేజీల నిర్మాణం విషయంలో జగన్‌రెడ్డి తీవ్ర వివక్షను చూపారని వెల్లడించారు. పులివెందుల నిర్మాణం విషయంలో ఖర్చు అం చనాలో 84 శాతం వ్యయం చేసిన జగన్‌రెడ్డి మిగతా కాలేజీలకు సంబంధించి కేవలం 15 నుంచి 17 శాతం మేరకే ఖర్చు చేశా రని... తక్కిన మూడు కాలేజీల పట్ల అంత వివక్ష ఎందుకు చూపారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2023లో సవరించిన ఎన్ఎంసీ నియమాల మేరకు, జగన్ రెడ్డి ప్రతిపాదిం చిన మేరకు మిగిలిన 12 కాలేజీల్లో ఒక్కో కాలేజీకి 150 సీట్ల చొప్పున పూర్తిస్థాయి ప్రవేశాలు కల్పించాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన మొదటి ఏడాదైన 2024-25లోనే దాదాపు రూ.7000 కోట్లు వ్యయం చేయాల్సి ఉందని...ఇదెలా సాధ్యమో జగన్ రెడ్డి వివరించాలని మంత్రి నిలదీశారు. ఈ నేపథ్యంలో భారీ స్థాయిలో సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం పీపీపీ పద్ధతిలో వైద్య కళాశాలల నిర్మాణానికి నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని వివరించారు.

**జగన్ పిచ్చికి పరాకాష్ట**

హైబ్రిడ్ విధానంలో ప్రజలందరికీ రూ.25 లక్షల మేరకు ఆరో గ్య బీమా అమలుకు ప్రభుత్వ నిర్ణయంపై జగన్‌రెడ్డి బుధవారం చేసిన వక్ర భాష్యం..రాజకీయ నైరాశ్యంతో పరాకాష్టకు చేరిన ఆయన పిచ్చికి అద్దంపట్టిందని వ్యాఖ్యానించారు. రూ.2.50 లక్షల వరకు వైద్య ఖర్చును బీమా కంపెనీ ద్వారా చెల్లించి, ఆపైన రూ.25 లక్షల మేరకు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా ప్రభుత్వమే చెల్లిస్తుందని స్పష్టంగా పథకంలో రూపొందించామని మంత్రి తెలిపారు. ఇది తెలిసి కూడా బీమాను రూ.25 లక్షల నుంచి కూటమి ప్రభుత్వం రూ.2.50 లక్షలకు తగ్గించిందంటూ వక్రభాష్యం చెప్పడం ముదిరిన జగన్‌రెడ్డికి పిచ్చికి సాక్షాత్కారమని తెలిపారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా ప్రస్తుతం ప్రజల కందుతున్న మొత్తం 3,257 వైద్య సేవలు హైబ్రిడ్ విధానంలో కూడా అందుతాయని స్పష్టం చేశారు. కేవలం ప్రొసీజర్ల సంఖ్యను పెంచి చూపడానికి అప్పటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఒకే రకమైన ప్రొసీజర్‌ను 10 రకాల ప్రొసీజర్లుగా చూపించారని, అటువంటి వాటిని వైద్యుల అభిప్రాయాల మేరకు ఏకీకృతం చేసి ఒకే ప్రొసీజ ర్‌గా పేర్కొనడం మాత్రమే జరిగిందని, జగన్‌రెడ్డి రాజకీయ లబ్ది కోసం విష ప్రచారం చేయడం శోచనీయమని పేర్కొన్నారు.

**11 సీట్లకే ఎందుకు పతనమయ్యావు?**

ముఖ్యమం త్రిగా తన హయాంలో ఎంతెంతో చేశానని స్వంత డబ్బా కొట్టుకోడానికి ప్రయత్నించిన జగన్‌రెడ్డి.. అంత చేసినా కూడా 2024 ఎన్నికల్లో కేవలం 11 సీట్లకు ఎందుకు పతనమ య్యాడో వివరిస్తే బాగుండేదని ఎద్దేవా చేశారు. ప్రజలు ఆశలు, ఆశయాలు, అభిమతాన్ని దృష్టిలో పెట్టుకుని గత ఎన్నికల్లో దారుణ పరాజయానికి గురైన జగన్‌రెడ్డి ఆత్మవిమర్శ చేసుకుంటే ఆయనకే మేలు జరుగుతుందని హితవు పలికారు.

# ప్రజల శాస్త్రవేత్త డాక్టర్ నాయుడమ్మ

- శాస్త్ర విజ్ఞానాన్ని ముందుకు తీసుకెళ్లారు
- తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ
- నాగరాజుకు స్మారక అవార్డు ప్రదానోత్సవం







తెనాలి (చైతన్యరథం): శాస్త్ర విజ్ఞానం, ప్రజల పురోభివృద్ధికి డాక్టర్ యలవర్తి రాయుడమ్మ పరితపించారని, ఆ దిశగా జీవిత కాలం పనిచేసి ఎన్నో విజయాలు సాధించారని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ కొనియాడారు. బుధవారం తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో డాక్టర్ యలవర్తి నాయుడమ్మ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన నాయుడమ్మ స్మారక అవార్డు ప్రదా నోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్థిక సేవల విభాగం కార్యదర్శి నాగరాజు మద్దిరాల, డాక్టర్ యలవర్తి నాయుడమ్మ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ అధ్యకుడు యడ్లపాటి రఘునాథ బాబు, జాతీయ చర్మ పరిశోధనా సంస్థ ముఖ్య కార్యదర్శి స్వర్ణ వి.కాంత్ పాల్గొన్నారు. సభలో నాయుడమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి గవర్నర్ నివాళులర్పించారు. నాయుడమ్మ స్మారక అవార్డును కేంద్ర ఆర్థిక సేవల విభాగం కార్యదర్శి నాగరాజుకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానాన్ని గ్రామీణుల కు చేరువ చేసిన ప్రజల శాస్త్రవేత్త నాయుడమ్మ అవార్డును ఆర్థిక రంగంలో పీపుల్స్ అడ్మినిస్ట్రేటర్‌గా గుర్తింపు పొందిన మద్దిరాల నాగరాజుకు బహూకరించడం సముచితమన్నారు. వికసిత్ భారత్ కు వెన్నెముక అయిన ఆర్థిక రంగంలో నాగరాజు పరిపాలనను ప్రజల వద్దకు తీసుకెళ్లారని ప్రశంసించారు. త్రిపుర రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రి/ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఆ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శిగా ఉన్న నాగరాజుతో బడ్జెట్ రూపకల్పనలో అనుభవాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

**మేలుచేసేలా నాయుడమ్మ పరిశోధనలు**

అవార్డు గ్రహీత నాగరాజు మాట్లాడుతూ భారతదేశం ఆధునిక తను సంతరించుకుంటున్న రోజుల్లో డాక్టర్ నాయుడమ్మ తన పరిశోధనలు, ఆవిష్కరణల ప్రయోజనాలను పరిశ్రమలకే కాకుండా సమాజానికి ఉపయోగపడేలా చేశారని కొనియాడారు. సైన్స్‌ను గ్రామాలు, రైతులు, సామాన్యుల వద్దకు తీసుకెళ్లడం ఆయన విశిష్టత అని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో మన గ్రామీణ భారతదేశం గొప్ప ప్రతిభను చాటిందన్నారు. రైతులకు వ్యవసాయ రుణాలు రూ.23 లక్షల కోట్లకు పైగా.. 7 కోట్ల క్రెడిట్ కార్డులతో రూ.10 లక్షల కోట్ల రుణం అందినట్టు తెలిపారు. 84 లక్షలకు పైగా ఎస్‌హెచ్‌జీ గ్రూపులకు రూ.3 లక్షల కోట్ల రుణాలు అందడం గ్రామీణ పారిశ్రామికతకు నిదర్శనంగా చెప్పారు. దేశంలోని ఎంఎస్ఎం ఈలు 18 కోట్ల మందికి పైగా ఉపాధిని కల్పిస్తూ వికసిత్ భారత్‌కు ఇంజిన్లుగా ఉన్నాయన్నారు. డిజిటల్ మౌలిక వసతులు ఇందుకు పునాదిగా నిలిచాయని చెప్పారు. యూపీఐ ప్రతినెలా బిలియన్లకొద్దీ లావాదేవీలను చేస్తోందని గుర్తుచేశారు. ఈ డిజిటల్ విజయం భారత్ విజయం మాత్రమే కాదని, ప్రపంచానికి ఒక నమూనాగా వివరించాడు. వీటన్నింటికీ భారతీయ వాణిజ్య బ్యాంకులు దిక్సూచిగా పేర్కొన్నారు. జాతీయ చర్మ పరిశోధనా సంస్థ ముఖ్య కార్యదర్శి స్వర్ణ పి.కాంత్ మాట్లాడుతూ నాయుడమ్మను నేషన్ బిల్డర్‌గా అభివర్ణించారు. దేశంలోని 17 జాతీయ పరిశోధన శాలలకు అధిపతిగా చేసిన నాయుడమ్మ తమకు స్ఫూర్తిగా చెప్పారు. విదేశాలు టారీఫ్‌లు పెంచిన నేపథ్యంలో ఎగుమతులు ప్రధానమైన తోలు పరిశ్రమలో 2030 నాటికి 50 బిలియన్ డాలర్ల వృద్ధి మాకు సవాల్‌గా చెబుతూ నాయుడమ్మ చూపిన బాటలో అధిగమిస్తామని చెప్పారు. సభలో గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ, డాక్టర్ నాయుడమ్మ, అవార్డు గ్రహీత నాగరాజు బయోగ్రఫీపై రూపొందిం చిన వీడియో లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. ఫౌండేషన్ వైస్ చైర్మన్ కొత్త సుబ్రహ్మణ్యం నాయుడమ్మ విశిష్టతను తెలియజేశారు. అనంతరం నాయుడమ్మపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

## నేపాల్‌లో తెలుగువారికి అండగా ప్రభుత్వం

- నేడు స్వస్థలాలకు చేర్చేందుకు ఏర్పాట్లు
- పరిస్థితిని నిరంతరం లోకేష్ సమీక్షిస్తున్నారు
- పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి



అమరావతి (చైతన్యరథం): మంత్రి నారా లోకేష్ నిరంతర పర్యవేక్షణతో నేపాల్‌లో చిక్కుకున్న ఏపీ బాధితులకు భరోసా కల్పించారని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. బుధవారం సచివాలయంలోని పబ్లిసిటీ సెల్ విభాగంలో మంత్రులు నారా లోకేష్, అనితలతో కలిసి మీడియా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్- సూపర్ హిట్ పర్యటన రద్దు చేసుకుని సచివాలయంలోని ఆర్టీజీఎస్‌లో సమీక్షిస్తూ నేపాల్‌లో చిక్కుకున్న ఏపీ వాసులను తీసుకొచ్చేందుకు లోకేష్ సమీక్షించారని తెలిపారు. వారితో మాట్లాడి భరోసా, ధైర్యం కల్పించారని పేర్కొన్నారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి అక్కడ చిక్కుకున్న బాధితులతో వ్యక్తిగతంగా మాట్లాడి ధైర్యం నింపారన్నారు. ఇలాంటి సందర్భాల్లో సాధార ణంగా ఎవరైనా భయానికి, ఒత్తిడికి, ఆందోళనకు లోనవుతా రని, కానీ లోకేష్ ఇచ్చిన ధైర్యంతో వాళ్లంతా చాలా సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు. గురువారం మధ్యాహ్నం నేపాల్‌లో చిక్కుకున్న ఏపీ వాసులను ఇండియాకి రప్పించే ఏర్పాట్లు చేస్తున్నామని, సాయంత్రానికి వారి వారి స్వస్థలాలకు పంపేలా అందరం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# మద్యం స్కాం నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే జగన్నాటకాలు

**● రైతుల మనోభావాలతో జగన్ ఆటలాడుతున్నారని మండిపడ్డ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు**



విశాఖపట్నం (చైతన్యరథం): వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్నాల పేరుతో ఏపీలో శాంతి భద్రతలకు జగన్, ఆయన అనుచరులు విఘాతం కల్పిస్తున్నారని ధ్వజమెత్తారు. రైతుల మనోభావాలతో జగన్ ఆటలాడుతున్నారని నిప్పులు చెరిగారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే ఏపీ రెండో స్థానంలో ఉందంటే, ఇది రైతు ద్రోహి పాలనకు ప్రత్యక్ష నిదర్శనం కాదా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఇవాళ(మంగళవారం) అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో పల్లా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు. తాను అడిగే ప్రశ్నలకు జగన్ సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు.

**లక్ష టన్నుల యూరియా సరఫరా...**

'ఖరీఫ్‌లో జగన్ ప్రభుత్వంలో కన్నా నేడు కూటమి ప్రభుత్వంలో లక్ష టన్నుల యూరియా సరఫరా చేస్తుంది నిజం కాదా?. వేలాది ప్రాణాలు బలిగొన్న విషపూరిత మద్యం కుంభకోణం నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే, ధర్నాల పేరుతో జగన్నాటకాలు ఆడుతున్నాడు. కూటమి ప్రభుత్వం రైతుల వద్ద 68 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లోనే రూ.18 వేల కోట్లు జమ చేసింది. వైసీపీ పాలనలో కేవలం రూ.6 వేల కోట్లు మాత్రమే జమ చేశారు. రైతు భరోసాకు ఏపీ నిధుల నుంచి రూ.7500లు మాత్రమే ఇవ్వగా.. కూటమి ప్రభుత్వంలో అన్నదాత సుఖీభవకు రూ.14000లు అందజేస్తున్నారు' అని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# వైసీపీ ప్రతిపక్షం కాదు... విషవృక్షం : మంత్రి వాసంశెట్టి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): యూరియాపై వైసీపీ నేతలు చేస్తున్న దుష్ప్రచారంతో రైతులు ఆందోళన చెందుతున్నారని ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. వైసీపీ ప్రతిపక్షం కాదు విషవృక్షమని విమర్శించారు. ఏపీలో యూరియా కొరత ఉందని చెప్పడం పూర్తిగా అవాస్తవమని అన్నారు. కేవలం రైతులను భయాందోళనలకు గురిచేసి రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతోనే వైసీపీ నేతలు విష ప్రచారానికి తెరలేపారని ధ్వజమెత్తారు. జగన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ప్రతి ఏడాది సగటున 5 లక్షల టన్నుల యూరియా మాత్రమే రైతులకు అందించారని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ ఖరీఫ్ సీజన్‌లో 7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. ఇప్పటికే ఆగస్టు నెలాఖరు నాటికి 5,69,712 టన్నులు, ఈ నెలలో 94,482 టన్నులు సరఫరా చేశామని స్పష్టం చేశారు. మరో 40 వేల మెట్రిక్ టన్నులు ఈ నెల 10వ తేదీలోగా రైతులకు చేరనుందని వెల్లడించారు మంత్రి వాసంశెట్టి సుభాష్. యూరియా కొరత ఉందంటూ తప్పుడు కథనాలతో కృత్రిమ కొరతను సృష్టించడం వైసీపీ దిగజారుడుతనానికి నిదర్శనమని నిప్పులు చెరిగారు. గత ఐదేళ్లలో వ్యవసాయ రంగాన్ని జగన్ రెడ్డి పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను అడ్డుకునేందుకే వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు, డ్రామాలకు తెరలేపారని మండిపడ్డారు. ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.

# వాస్తవాలు దాచి ప్రజల్ని తప్పుదోవ పట్టించే కుట్రలు

**●వైసీపీ అధ్యక్షుడు జగన్ విమర్శలపై చీఫ్ విప్ జీవీ ధ్వజం**



వినుకొండ (చైతన్యరథం): వైసీపీ ఐదేళ్ల పాపాలు దాచిపెట్టి కూటమి ప్రభుత్వంపై బురదజల్లుతూ ఏదో జరిగిపోతోందని జగన్ రెడ్డి ప్రజల్ని తప్పుదోవ పట్టించే కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. పోలవరం, అమరావతి పరుగులు ఒకవైపు, సామాజిక పింఛన్లకే ఏటా రూ.34వేల కోట్లు చేస్తున్న ఖర్చు మరోవైపు ఉండగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కనిపించడం లేదంటే అతడి కళ్లు ఎంతగా మూసుకుని పోయాయో అర్థమవుతోందని ఎద్దేవా చేశారు. సీఎం చంద్రబాబు, వ్యవసాయ మంత్రి గురించి మాట్లాడుతున్న ఇదే జగన్, వైసీపీని ప్రజలు అధికారం నుంచి దించి పాతరేసిన సంగతి మరిచిపోతే ఎలా అని చురకలు వేశారు. బుధవారం ప్రెస్‌మీట్‌లో కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శలకు ఈ మేరకు కౌంటర్ ఇచ్చారు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు. కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడేముందు జగన్ 5ఏళ్ల నిర్వాకాలు అద్దంలో చూసుకోవాలన్నారు. జగన్ 5ఏళ్ల పాలనలో ఏపీ రైతుల తలసరి అప్పుల్లో ఏపీ నంబర్-1లో నిలిచిందని, నాటికి ఒక్కొక్క రైతు నెత్తిన రూ.2.43లక్షల చొప్పున అప్పులు ఉన్నట్లు గణాంకాలే చెప్పాయన్నారు. అదే 5ఏళ్లు రైతు ఆత్మహత్యల్లో ఏపీ దేశంలో 3వ స్థానంలో, కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానంలో ఎందుకు నిలిచిందో చెప్పాలన్నారు. కరవు కోరల్లో చిక్కుకున్న రాయలసీమ రైతాంగంపై కనీస కనికరం చూపలేదని, ఆప్రాంతానికి 5 ఏళ్లలో ఒక్కటంటే ఒక్క సాగునీటి ప్రాజెక్టు పూర్తి చేయకుండా చరిత్రహీనులుగా మిగిలిపోయింది అప్పుడే మరిచిపోతే ఎలా అని తూర్పారబట్టారు. ఆర్బీకేల గురించి గొప్పగా చెప్పిన ఇదే జగన్ పాలన లో ధాన్యం కొనుగోళ్లకు కనీసం గోనె సంచులు ఇవ్వని దుస్థితి చూశామన్నారు. వారి పాలనలో ఉచితపంటల బీమాను గందరగోళంగా మార్చిన కారణంగా పదిసార్లు వివిధ రకాల ప్రకృతి విపత్తులతో 60 లక్షల ఎకరాల్లో పంటలు పూర్తిగా దెబ్బతిని రూ.30 వేల కోట్ల నష్టం వాటిల్లినప్పు కూడా రైతులకు సరైన పరిహారం దక్కలేదన్నారు. అవేగాక నాటి ఎన్నికలకు ముందు రూ.3వేల కోట్లతో ధరల వ్యవసాయ ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని మాట తప్పారని, ఇప్పుడు మళ్లొచ్చి ధరలస్థిరీకరణకు 7వేల కోట్లు ఖర్చు చేశామని నిస్సిగ్గుగా అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. వైకాపా బకాయిలు పెట్టి పోయిన ధాన్యం డబ్బులు రూ.1674కోట్లు కూటమి వచ్చాక చెల్లించడమే ఎవరేం చేశారో, చేయలేదో చెప్పడానికి నిదర్శన మన్నారు. రాష్ట్రంలో ప్రతిపంటకు మద్దతుధరలు అందిస్తున్నామని, ధరలు లేనప్పుడు ప్రభుత్వమే కొంటు న్నామని, ఆ వాస్తవాలన్నీ కూడా జగన్ ప్రెస్‌మీట్‌లో చెప్పి ఉంటే బావుండేదన్నారు. అలానే 17 మెడికల్ కాలేజీలపైనా శుద్ధ తప్పుడు ప్రచారం చేస్తున్నారని తిప్పికొట్టారు జీవీ. వారి హయాంలో 17 మెడికల్ కాలేజీలు మొదలు పెట్టామని చెప్పుకుంటున్న జగన్ వాటిని ఎందుకు పూర్తి చేయలే దో కూడా వివరించి ఉండాల్సిందన్నారు. 8వేల 480కోట్లు అవసరమైన చోట కనీసం 1500కోట్లు కూడా ఖర్చు చేయకుండా కేవలం అయిందింటి మమా అనిపించి మిగిలిన వాటిని గాలికి వదిలేయడం నిజమో కాదో తెలియజేయాలన్నారు. చివరకు పులివెందుల మెడికల్ కాలేజీకే ఎన్‌ఎంసీ గుర్తింపు రాలేదంటే వాటి విషయంలో జగన్ విజన్, చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చన్నా రు. నాడు ఆగిపోయిన వైద్యకళాశాలల్ని ఎలాగైనా పూర్తి చేయాలని సంకల్పిస్తేదానిపైనా బురద జల్లడం జగన్ చెల్లిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో వైద్య రంగానికి 4% బడ్జెట్ కేటాయిస్తే దాన్ని వైసీపీ ప్రభుత్వం 1%కి తగ్గించిందని... ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని, జగన్, వైకాపా తీరుకు సరైన సమయంలో సమాధానం చెబుతారన్నారు.

# అధికారంలో ఉన్నప్పుడు రికార్డెడ్ ప్రెస్ మీట్లు.. నేడు రికార్డుస్థాయిలో అబద్ధాలు

**●తమను తనస్వార్థానికి వాడుకుంటున్న జగన్ తీరు చూసి అబద్ధం..**

**అసత్యమే సిగ్గుపడుతున్నాయి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): "అసెంబ్లీకి వస్తే తాను చేసిన దుర్మార్గాలు, అవినీతి బాగోతాన్ని చంద్రబాబు, కూటమిప్రభుత్వం ఆధారాలతో సహా ప్రజలకు బహిర్గతం చేస్తుందేమోనన్న భయంతోనే జగన్ ఆరుబయట అబద్ధాలు, అసత్యాలతో కాలక్షేపం చేస్తున్నాడు. అధికారంలో ఉన్నప్పుడు రికార్డెడ్ ప్రెస్ మీట్లతో ప్రజల చెవిలో పూలు పెట్టిన వ్యక్తి.. నేడు రికార్డుస్థాయిలో అబద్ధాలు చెబుతూ, వారిని ఏమార్చే ప్రయత్నం చేస్తున్నాడు. సూపర్ సిక్స్ – సూపర్ హిట్ సభ ఊహించనిస్థాయిలో విజయవంతం కావడంతో జగన్ మైండ్ బ్లాంక్ అయింది. సభ ప్రారంభానికి ముందే ప్రెస్‌మీట్ అంటూ మతిభ్రమించడంతో పిచ్చిపిచ్చిగా మాట్లాడాడు. రైతులు, వ్యవసాయం గురించి రైతుల్ని బలితీసుకున్న జగన్ మాట్లాడుతుంటే భూమిని నమ్ముకున్నోళ్లంతా బోరుమంటున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ భూములు, ప్రజల ఆస్తుల్ని అప్పనంగా కాజేసి, జగనన్న కాలనీలపేరుతో పేదల భూముల్ని తక్కువ ధరకు లాక్కొని తన పార్టీనేతల జేబులు నింపిన జగన్.. నేడు పరిశ్రమలకు భూములు ఇవ్వడాన్ని తప్పు పడుతున్నాడు. కాంక్రీట్ మధ్యలో కనిపిస్తున్న తుప్పుపట్టిన ఇనుపచువ్వల్ని చూసిన ప్రజలు.. నిజంగా జగన్ కట్టించిన మెడికల్ కాలేజీలు ఇవేనా అని నోరెళ్లబెట్టి చూస్తున్నారు. గతఎన్నికల్లో 11 సీట్లకు పరిమితం చేసినా, పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికలో తనవాళ్లే తనను దారుణంగా ఓడించినా బుద్ధిలేకుండా ఆ మాటలేమిటి... పనిచేస్తున్న ప్రభుత్వంపై ఈ నిందలేమిటని జగన్‌ను ప్రజలు ఛీ కొడుతున్నారు.

**తాను చేసిన అవినీతి.. దుర్మార్గాలు.. హత్యలు ప్రజలకు చెప్పుకోలేకపోవడం జగన్ తప్పే**

ప్రజలకు, రాష్ట్రానికి మంచి చేశాననుకోవడం జగన్ పిచ్చితనం, గత ఎన్నికల ఫలితాల తర్వాత అక్కచెల్లెమ్మలు ఏమైపోయారు.. అన్నదమ్ములు ఏమైయారు.. సిద్ధం సభలకు వచ్చిన ప్రజలు ఏమయ్యారన్న జగన్ వ్యాఖ్యలు సానుభూతి డ్రామా అనుకోవాలా? తాను చేసింది ప్రజలకు చెప్పుకోలేకపోయానన్న జగన్ వ్యాఖ్యలు నిజమే.. బాబాయ్ హత్య.. ఆస్తికోసం తల్లిని... చెల్లిని కోర్టులకు లాగడం.. దళితులపై సాగించిన దమనకాండ.. బీసీలపై పాల్పడిన కుట్రలు.. మైనారిటీలే లక్ష్యంగా సాగించిన హింస ప్రజలకు చెప్పలేకపోవడం జగన్ .. వైసీపీ నేతల తప్పేగా ! అదేవిధంగా తాను చేసిన అవినీతి, దోపిడీ.. మద్యం, ఇసుక, భూ కుంభకోణాల గురించి ప్రజలకు వివరించకపోవడం జగన్ తప్పేగా?

**ఐదేళ్లు ప్రజల్ని పీడించి, రాష్ట్రాన్ని దోచేసినందుకు తనను ఏ చట్టం ప్రకారం శిక్షించాలో జగనే చెప్పాలి**

ఐదేళ్లు రాష్ట్రాన్ని దోచేసి, ప్రజల్ని హింసించి, ప్రకృతి సంపద సహా సర్వం దోచేసిన తనను భారత న్యాయశాస్త్రంలోని ఏ చట్టం ప్రకారం శిక్షించాలో జగనే నిర్ణయించుకోవాలి. విషపూరిత మద్యంతో వేల కుటుంబాల్ని రోడ్లపాలుచేసి, వందలచావులకు కారకుడైన తనను భారత న్యాయశాస్త్రంలో ఏ శిక్షాస్మృతి ప్రకారం దండించాలో ఆయనే చెప్పాలి. నిత్యం చంద్రబాబు.. ప్రజల చావుల గురించి ఆలోచించే జగన్‌ను ప్రపంచస్థాయి మానసిక వైద్యశాలలో చేర్చాలని ఆయన కుటుంబానికి విజ్ఞప్తి. జగన్‌ను పట్టిపీడిస్తున్న అవినీతి పిశాచి.. అధికార పిచ్చి ఆయన్ని వదిలేవరకు నాలుగ్గోడలమధ్యే ఉంచితే ప్రజలకు, రాష్ట్రానికీ క్షేమం." అని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఒక ప్రకటనలో సూచించారు.


# వ్యవసాయానికి గుడివాడ కేరాఫ్ అడ్రస్



గూడివాడ (చైతన్యరథం): గుడివాడ అంటే కృష్ణా జిల్లా... కృష్ణా జిల్లా అంటే గుడివాడ వ్యవసాయానికి పుట్టింది పేరు గుడివాడ. ఈ నేల రైతు స్ఫూర్తి, సహకార శక్తి, అభివృద్ధికి పునాది అని మాజీ మంత్రి, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం అన్నారు. గుడివాడలో నిర్వహించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల శిక్షణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గుడివాడ, కైకలూరు, పామర్రు, గన్నవరం నియోజకవర్గాలకు చెందిన 90 పీఏసీఎస్ అధ్యక్షులు, డైరెక్టర్లు పాల్గొని సహకార రంగ బలోపేతానికి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెట్టెం రఘురాం మాట్లాడుతూ... "రైతే దేశానికి అన్నదాత" అన్న మహానేత నందమూరి తారక రామారావు స్ఫూర్తి సహకార రంగానికి పునాది. ఆయన కలల్ని నెరవేర్చడమే టీడీపీ ప్రధాన ధ్యేయం. ఈ నేల మీద పుట్టి తెలుగువారి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టి రైతు సంక్షేమానికి మార్గదర్శకమైందన్నారు. సహకార బ్యాంకుల అభివృద్ధికి చంద్రబాబు రూపకల్పన చేసిన విధానాలు భవిష్యత్తులో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాదులు అవుతాయన్నారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ నిజాయితీ, పోరాటపటిమ, రైతు, యువత, కార్మికులకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తోందని రఘురాం అభినందించారు. దేశవ్యాప్తంగా సహకార రంగాన్ని పునరుజ్జీవింపజేస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా కృషి పీఏసీఎస్‌లకు దిక్సూచి అవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# బాధ్యత మరింత పెరిగింది

## రెండోసారి అవకాశంపై టీటీడీ ఈవో అనిల్ సింఘాల్



తిరుమల, (చైతన్యరథం): టీటీడీ ఈవోగా రెండోసారి అవకాశం రావడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందని అనిల్ కుమార్ సింఘాల్ అన్నారు. టీటీడీ ఈవోగా బుధవారం తిరుమల శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ పూర్వపు ఈవో శ్యామలరావు నుండి ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన శ్రీవారి ఆలయంలో టీటీడీ బోర్డు ఎజెంబెర్ సెక్రటరీ ఎక్స్ ఆఫీసియో గా కూడా ప్రమాణం చేశారు. వీరితో టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి ప్రమాణం చేయించారు. స్వామివారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు నూతన ఈఓకు వేదాశీర్వచనం చేశారు. ఆ తర్వాత అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఈవోకు శ్రీవారి ప్రసాదాలు, చిత్రపటం అందజేశారు. అనంతరం ఈవో ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ టీటీడీ ఈవోగా రెండోసారి బాధ్యతలు స్వీకరించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాన్నారు. ఈ అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు. మొదటిసారి మే 2017 నుంచి అక్టోబర్ 2020 వరకు, మూడు సంవత్సరాలు నాలుగు నెలలు సేవలందించే అవకాశం వచ్చిందని చెప్పారు. గత సంవత్సరం నుండి లడ్డు, అన్నప్రసాదాల క్వాలిటీ మెరుగుపడటంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. దేవాలయ పవిత్రతను కాపాడేందుకు, సాధారణ భక్తులకు న్యాయం చేసేందుకు టెక్నాలజీ వినియోగంపై దృష్టి పెడతామని తెలిపారు. ఇతర రాష్ట్రాల రాజధానుల్లో కూడా వెంకటేశ్వరస్వామి దేవాలయాలు నిర్మించే ఆలోచన చేస్తున్నామని చెప్పారు. టీటీడీ అధికారులు ఎంతో చిత్తశుద్ధితో రాత్రింబవళ్లు కృషి చేసి ఉత్సవాలను విజయవంతం చేస్తున్నారని తెలిపారు. శ్రీవారి సేవకుల సేవలు మరింత విస్తరించే దిశగా ఆలోచన చేస్తున్నామనీ, ప్రపంచమంతా ఉన్న భక్తుల సూచనలు స్వీకరించి టీటీడీ సేవలు మెరుగుపరుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వ మురళీకృష్ణ, డిప్యూటీ ఈవోలు లోకనాథం, భాస్కర్, ప్రశాంతి, సోమన్నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



అనంతపురం అనంతపురం విజయోత్సవ సభా వేదికపై రాష్ట్ర మంత్రులు, సహచర ఎమ్మెల్యేలతో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

# కనిగిరిలో ఘనంగా సూపర్‌సిక్స్ విజయోత్సవాలు





## ఎమ్మెల్యే ఆధ్వర్యలో పాల్గొన్న మహిళలు

కనిగిరి, (చైతన్యరథం): కనిగిరిలోని అమరావతి మైదానంలో బుధవారం ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో తెలుగు మహిళలు సూపర్ సిక్స్ విజయవంతంపై సంబరాలు నిర్వహించారు. ప్రత్యేకంగా ముగ్గుతో భారీ సూపర్ నిక్స్ సింబల్ వేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం, స్త్రీ శక్తి పదకం ఇలా రకరకాల మహిళలకు సంబంధించిన ఎన్నో సంక్షేమ పథకాలు సీఎం చంద్రబాబు అమలు చేశారన్నారు. మహిళలకు అన్నగా, తండ్రిగా నిలిచారన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో తెలుగు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ముక్కంటి సన్నిధిలో మెరుగైన సౌకర్యాలు

## శ్రద్ధ వహించిన కూటమి ప్రభుత్వ ప్రతినిధులు

శ్రీకాళహస్తి, (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రధాన ఆరు ఆలయాల్లో శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తుల సేవలపరంగా ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ ఏడాది ప్రారంభం నుంచి రెండు, మూడు స్థానాల్లో ఉన్న ఆలయం ఆగస్టు నెలలో ప్రథమ స్థానానికి చేరింది. కూటమి ప్రభుత్వం వచ్చాక భక్తుల సేవలకు అధిక ప్రాధాన్యం కల్పించాలని నిర్ణయించింది. అందులో భాగంగా దేవాదాయ శాఖ ప్రధాన ఆలయాల్లోని వసతులు, అక్కడి ఇబ్బందులు తదితర అంశాలకు సంబంధించి భక్తుల నుంచి అభిప్రాయాలు సేకరించి ర్యాంకులు ప్రకటిస్తోంది. ప్రధానంగా దర్శనం, (మౌలిక వసతుల కల్పన, ప్రసాదాల తయారీ, పారిశుధ్య నిర్వహణపై అభిప్రాయాలు సేకరిస్తున్నారు. ఇందుకోసం ఆలయంలోని ప్రధాన ప్రవేశ గోపురాలు, ప్రసాదాల కౌంటర్లు, అతిధిగృహాలు తదితర ప్రాంతాల్లో క్యూఆర్ కోడ్లను అందుబాటులోకి తెచ్చారు. ఇలా ఐవీఆర్ సర్వే, క్యూఆర్ కోడ్ ద్వారా సమాచారం సేకరించడం. వాటిపై ఆయా ఆలయాల పురోగతి, పెంపొందించాల్సిన సేవలపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు తరచూ అధికారులతో సమీక్షిస్తూ సేవలు విస్తృతం అయ్యేలా చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఇప్పటి వరకు రెండు, మూడు స్థానాల్లో ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయం ఆగస్టు నెలకు సంబంధించి ప్రథమ స్థానంలో నిలవడంతో ఉన్నతాధికారులు స్థానిక అధికారులకు కితాబు ఇచ్చారు. రెండు, మూడు స్థానాల్లో శ్రీశైలం, ద్వారకా తిరుముల ఆలయాలు ఉన్నాయి. సౌకర్యాలు మెరుగుపడడంతో భక్తుల రద్దీ కూడా గణనీయంగా పెరగుతోంది.



# కట్ట పుట్టాలమ్మ సన్నిధిలో తుడా చైర్మన్

## ఆలయ మర్యాదలతో దివాకర్‌రెడ్డికి స్వాగతం



రేణిగుంట, (చైతన్యరథం): మండలంలోని కరకంబాడి పంచాయతీ దొడ్లమిట్ట గ్రామంలో వెలిసిన కట్టపుట్టాలమ్మ జాతర అత్యంత వైభవంగా జరుగుతోంది. బుధవారం తుడా చైర్మన్, టీటీడీ బోర్డు బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి జాతరలో పాల్గొని కట్టపుట్టాలమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు తుడా చైర్మన్‌ను సాదరంగా ఆహ్వానించి అమ్మవారి దర్శన ఏర్పాట్లను చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శన అనంతరం తుడా చైర్మన్ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ మహిమాన్వితమైన కట్ట పుట్టాలమ్మ జాతర అత్యంత వైభవంగా జరగడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కట్ట పుట్టలమ్మ ఆలయ చైర్మన్ రాజేంద్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బుజ్జినాయుడు, వెంకటాచలం, సుధా, రామ్ నారాయణ, మోహన్, శీను, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.



కదిరిలో శ్రీ లక్ష్మీనరసింహస్వామ స్వామిని దర్శించుకున్న రాష్ట్ర యాదవ సంక్షేమ, అభివృద్ధి సంస్థ చైర్మన్ జి నరసింహయాదవ్ జోనల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ రామారావు, జయ తదితరులు

# టీడీపీలోకి మిట్టపాళెం కుటుంబాలు

సర్వేపల్లి, (చైతన్యరథం): ముత్తుకూరు మండలం దొరువులపాళెం పంచాయతీ మిట్టపాళేనికి చెందిన 22 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలోకి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆత్మీయ ఆహ్వానం పలికారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలకు మెచ్చి టీడీపీలో చేరుతున్న వారందరికీ సాదర స్వాగతం పలుకుతున్నామని సోమిరెడ్డి పేర్కొన్నారు. టీడీపీలో చేరిన వారిలో తీపలపూడి రామసుబ్బయ్య, దెయ్యాల మస్తానయ్య, దమ్మాయి శ్రీనివాసులు, తీపలపూడి శేషయ్య, కాయల మణి, వేలూరు శరణ్, ఈదూరు నరేంద్ర, మీదూరు వెంకటేష్, మీదూరు క్రిష్ణ, రౌతు రామసుబ్బమ్మ, మీదూరు పోలమ్మ ఉన్నారు.

## ఆహ్వానించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి








# అనంత జీవనాడులు పేరూరు, భైరవానితిప్ప ప్రాజెక్టులు

## పూర్తి చేయాలని అడిగిన ఎమ్మెల్యే పరిటాల సునీత, ఈ ఏడాదే పనులు ప్రారంభిస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు

అనంతపురం, (చైతన్యరథం): ఉమ్మడి అనంతపురం జిల్లాకు పేరూరు, భైరవాని తిప్ప ప్రాజెక్టులు జీవనాడుల్లాంటివని ఈ రెండు ప్రాజెక్టులను పూర్తిచేయాలని సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభా వేదిక మీద ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. బుధవారం అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ విజయోత్సవసభలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారన్నారు. పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలను అమలు చేసి మహిళాలోకానికి అండగా నిలిచారన్నారు. ఈరోజు రాష్ట్రంలో ప్రతి మహిళ ప్రభుత్వ పనితీరుపై హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 2వేలు, రాష్ట్ర ప్రభుత్వం 5వేలు కలిపి 7వేల రూపాయలు అందించారన్నారు. ఇలా పథకాలన్నీ అమలు చేసి మా అనంతపురం జిల్లాలో సభ ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఒక సైకో సీఎం వల్ల రాష్ట్రంతో పాటు తమ ప్రాంతం



కూడా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొందని సునీత అన్నారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో పేరూరు ప్రాజెక్టు కోసం 803 కోట్లు నిధులు మంజూరు చేసి పనులు కూడా ప్రారంభించిందన్నారు. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లక భూములు ఇచ్చిన రైతులు పరిహారం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. రైతులకు పరిహారం అందించేలా చూడాలని జలవనరుల శాఖ మంత్రితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. అలాగే భైరవానితిప్ప ప్రాజెక్టు కూడా పూర్తి చేస్తే.. ఈ ప్రాంతం సస్యశ్యామలమవుతుందన్నారు. ఇప్పటికే హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తిచేసి ఈ ప్రాంతానికి నీరు ఇస్తున్నందుకు ఎమ్మెల్యే సునీత ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం ముగిసిన తర్వాత జిల్లాకు కొన్ని ప్రత్యేక వరాలు ప్రకటించారు. ఇందులో భాగంగా జీడిపల్లి నుంచి పేరూరు, భైరవాని తిప్ప ప్రాజెక్టులకు నీరు అందించే పనులు ఈ ఏడాదే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ప్రకటనపై ఎమ్మెల్యే పరిటాల సునీత రాప్తాడు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# అనంత సభ అదిరింది

## సభా వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం, (చైతన్యరథం): సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభ ద్వారా అనంతపురం పేరు దేశవ్యాప్తంగా మారు మ్రోగిందని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ - సూపర్ హిట్ విజయోత్సవ సభలో ఎమ్మెల్యే దగ్గుపాటి ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రత్యేకంగా కలిశారు. అనంతపురం నగరానికి ప్రత్యేక హెలికాప్టర్ లో వచ్చిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత సభ వేదికపై చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ లను సత్కరించారు. వేదికపై ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మాత్రమే దక్కుతుందని అన్నారు. అనంతపురం శాసనసభ్యుడిగా తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి విజయోత్సవ సభను.. ఇక్కడ నిర్వహించే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సభకు భారీగా జనం తరలి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతపురం అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు అనంతపురం ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. అక్టోబర్-2 నాటికి నగరంలో డంపింగ్ యార్డ్ సమస్యకు ముగింపు పలుకుతామని స్పష్టం చేశారు. సభ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సభకు తాము అనుకున్న దానికన్నా ఎక్కువ స్థాయిలో జనం తరలివచ్చారని అన్నారు. సభా ప్రాంగణం జనంతో కిక్కిరిసిపోవడం వల్ల చాలామంది బయటే ఉండిపోయారన్నారు. కొన్నిచోట్ల ట్రాఫిక్ లోనే జనం ఉండి పోవాల్సి వచ్చిందన్నారు. ఈ స్థాయిలో సభ జరుగుతుందని ఊహించలేదన్నారు. ఇంత పెద్ద ఎత్తున జనం తరలివచ్చి అర్బన్ నియోజకవర్గంలో సభను విజయవంతం చేసినందుకు పేరుపేరునా కృతజ్ఞతలు చెబుతున్నట్లు దగ్గుపాటి తెలిపారు. సభ గ్రాండ్ సక్సెస్ కావడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యే దగ్గుపాటిని ప్రత్యేకంగా అభినందించారు.



### అనంత సభలో పులివెందుల

# టీడీపీ వలంటీర్ల సేవలు

పులివెందుల, (చైతన్యరథం): అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ - సూపర్ హిట్ కార్యక్రమానికి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల నియోజకవర్గం నుండి కడప పార్లమెంటు కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి ఆధ్వర్యంలో 80 మంది వలంటీర్ల తరలి వెళ్లారు. సభా ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ అభిమానులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారికి కేటాయించిన గ్యాలరీలలో కూటమి కార్యకర్తలకు సహాయ సహకారాలు అందిస్తూ సభను విజయవంతం చేయడంలో మైసురా ఆధ్వర్యంలో వెళ్ళిన వాలంటీర్లు కీలక పాత్ర వహించారు. వాలంటీర్ల అందిన సేవలను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగావెంకటేశ్వర రెడ్డి మహేష్ రమేష్ నరసింహారెడ్డి రవి రెడ్డి తో సహా 80 మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా వాలంటీర్లుగా రావడం చాలా ఆనందంగా ఉందని తెలుగుదేశం పార్టీ అంటే క్రమశిక్షణ మారుపేరని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పనిచేయడానికి వచ్చిన వారికి పార్లమెంట్ కార్యదర్శు బొజ్జ మైసూరా రెడ్డి ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.



# కల్లోల నేపాల్‌లో ఎక్కడ చూసినా మంటలే



**చెలరేగిన నిరసనకారులు.. భారతీయులు విలవిల - సాయం కోసం బాధితుల అగచాట్లు**

నేపాల్లో జెన్ జెడ్ నిరసనలు హింసాత్మక పరిస్థితులను సృష్టించాయి. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు ఆందోళనకారులు నిప్పటించారు. పోఖారా ప్రాంతంలో ఉన్న హెూటల్ పైనా వారు దాడికి దిగారు. దాంతో అందులో బస చేస్తున్న భారత పర్యాటకురాలు ఉపాసన గిల్ తనకు సహాయం చేయాలంటూ భారత ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. దానికి సంబంధించిన వీడియో ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారింది. "నా పేరు ఉపాసన గిల్. వాలీబాల్ లీగ్ కోసం నేపాల్ వచ్చాను. నిరసనలతో పోఖారా ప్రాంతంలో ఉన్న హెూటల్లో చిక్కుకుపోయాను. తొలుత నేను బస చేసిన హెూటల్‌కు నిప్పంటించారు. నా వస్తువులన్నీ అందులోనే ఉండిపోయాయి. దాడి సమయంలో నేను స్పాలో ఉన్నాను. కొందరు నిరసనకారులు పెద్ద పెద్ద కర్రలతో నా వెనకే దూసుకొచ్చారు". అని గిల్ వాపోయారు. వారి నుంచి ఎలాగోలా ప్రాణాలు కాపాడుకున్న ఆమె, సహాయం కోసం భారత ప్రభుత్వాన్ని అర్థించారు. ప్రస్తుతం పరిస్థితులు ఏమాత్రం బాగా లేవని, రోడ్డుపై ఎక్కడ చూసినా మంటలే కనిపిస్తున్నాయని వెల్లడించారు. "వారు పర్యాటకులను కూడా వదలడం లేదు. ఎలాంటి ఆలోచన లేకుండా ప్రతీదీ తగలబెడుతున్నారు. పరిస్థితి ఎలా ఉంటుందో తెలియడం లేదు. నాతోపాటు చాలామంది సహాయం కోసం ఎదురుచూస్తున్నారు" అని పేర్కొన్నారు. ఇక ఇప్పటికే నేపాల్‌లో ఉన్న భారతీయులను స్వదేశానికి రప్పించేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అక్కడి రాయబార కార్యాలయం హెల్ప్ లైన్ నంబర్లను వెల్లడించింది. అలాగే పరిస్థితులు చక్కబడేవరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించింది. ప్రస్తుతం ఉన్నచోటే ఉండాలని, వీధుల్లోకి రావొద్దని హెచ్చరించింది. ఎప్పటికప్పుడు స్థానిక యంత్రాంగం ఇచ్చే సూచనలు పరిగణనలోకి తీసుకోవాలని కోరింది.నేపాల్ సరిహద్దుల్లో ఉన్న ఉత్తర్ ప్రదేశ్‌లోని సొనౌలీ ప్రాంతం మీదుగా భారతీయ పర్యాటకులు తిరిగి స్వదేశానికి వస్తున్నారు. అక్కడ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో వారంతా తమ పర్యటనను అర్ధంతరంగా ముగించుకున్నారు. ఇదిలావుంటే చర్చల ద్వారా శాంతియుత పరిష్కారానికి కృషి చేయాలని అధ్యక్షుడు, ఆర్మీ నిరసనకారులను కోరింది. ప్రస్తుతం అక్కడ ఆర్మీ కర్ఫ్యూ ప్రకటించింది. నేపాల్ వెంబడి ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో భారత్ భద్రతను కట్టుదిట్టం చేసింది. సాయంత్రం ఐదు గంటల వరకు దేశవ్యాప్తంగా కర్ఫ్యూ కొనసాగనుంది.

## లంచం సొమ్మును గాల్లోకి విసిరేసిన పోలీసు అధికారి

*- ఎగబడి ఎగరేసుకు పోయిన జనం*



లంచం తీసుకుంటూ పట్టుబడటంతో తప్పించుకోవడానికి ప్రయత్నించిన ఓ పోలీసు అధికారి ఆ డబ్బులను గాల్లోకి విసిరేశాడు. దీంతో అక్కడ ఉన్న జనం అందులో రూ.5వేలను తీసుకొని పారిపోయారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఢిల్లీకి చెందిన పోలీస్ అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్ రాకేష్ కుమార్ ఓ తప్పుడు కేసులో ఇరికిస్తానని బెదిరిస్తున్నారని ఇటీవల ఓ వ్యక్తి విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేయకుండా ఉండేందుకు రూ.15,000 లంచం డిమాండ్ చేస్తున్నట్లు తెలిపాడు. దీంతో పోలీసు అధికారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవాలనే పథకంతో అధికారులు రసాయన పొడిని చల్లిన నోట్లను ఇచ్చారు. హౌజ్ ఖాజీ పోలీస్ స్టేషన్లో మంగళవారం బాధితుడు అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్ రాకేష్ కుమార్‌కు రూ.15,000 లంచం ఇచ్చి విజిలెన్స్ అధికారులకు సమాచారం ఇచ్చారు. విజిలెన్స్ అధికారులు పోలీస్ స్టేషన్‌కు రావడాన్ని పసిగట్టి అప్రమత్తమైన రాకేష్ కుమార్ ఆధారాలను నాశనం చేయడానికి లంచంగా తీసుకున్న నోట్లను గాల్లోకి విసిరాడు. అయితే అప్పటికే అక్కడ ఎక్కువ మంది ప్రజలు ఉండడంతో ఆయన నోట్లను విసిరివేయగానే అందరూ ఒక్కసారిగా డబ్బు కోసం ఎగబడ్డారు. వారిని వారించి అధికారులు రూ.10వేలు స్వాధీనం చేసుకున్నప్పటికీ.. ఎగిరిన నోట్లు రూ.5 వేలను తీసుకొని జనం ఉడాయించారు. అనంతరం అధికారులు రాకేష్ కుమార్‌పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.

## ఏడాది చివర్లోగా ఓటరు జాబితా సమగ్ర సవరణ

**ఈసీ చర్యను సమర్థించిన సుప్రీంకోర్టు**




బీహార్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దీన్ని దేశవ్యాప్తంగా చేపట్టేందుకు ఎన్నికల సంఘం సిద్ధమయ్యింది. అందులో భాగంగా రాష్ట్రాల ముఖ్య ఎన్నికల అధికారులతో సమావేశం జరపనుంది. ఈ సమావేశంలో ఎస్ఐఆర్పై సీనియర్ అధికారులు ప్రత్యేక ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. బిహార్ ఈ విధానం అమలు విషయాలను ఆ రాష్ట్ర ఎన్నికల అధికారి పంచుకోనున్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత సీఈవోలతో ఇది మూడో సమావేశం. బిహార్ తర్వాత దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహిస్తామని ఈసీ ఇప్పటికే పేర్కొన్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది తమిళనాడు, పశ్చిమబెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఈ ఏడాది చివర్లోనే ఈసీ ఈ ప్రక్రియ ప్రారంభించే సూచనలు కన్పిస్తున్నాయి. అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా ఈ చర్యలు ప్రారంభించినట్లు ఈసీ చెబుతోంది. ఇలాంటి సర్వేను 20ఏళ్ల క్రితం చివరి సారిగా చేశారు. అప్పటినుంచి అనుబంధ సవరణలు మాత్రమే చేపడుతున్నారు. బిహార్ ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఈసీ ఈ ప్రక్రియ నిర్వహించడంపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. దీనిపై అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) అనే స్వచ్ఛందసంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించగా, అక్కడ ఈసీ చర్యను ధర్మాసనం సమర్థించింది. రాజ్యాంగం ప్రకారమే ఇది జరుగుతుందని పేర్కొంది.

# భారత్‌పై పని చేయని ట్రంప్ బెదిరింపులు

**- రష్యాతో కలిసి సైనిక విన్యాసాలు**



తానెంత బెదిరించినా పట్టించుకోకుండా రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, 50 శాతం సుంకాల మోత మోగించిన సంగతి తెలిసిందే. కానీ, భారత్ మాత్రం రష్యాతో ఉన్న తన చిరకాల స్నేహాన్ని కొనసాగిస్తోంది. ఈ తరుణంలో రెండు దేశాలు 'ఎక్సర్సైజ్ జాపడ్'ను నిర్వహిస్తున్నాయి. 16 వరకు భారత్-రష్యా బలగాలు ఆపరేషన్ జాపడ్ పేరిట సంయుక్తంగా సైనిక విన్యాసాల్లో పాల్గొంటాయి. సంప్రదాయ యుద్ధరీతులు, ఉగ్రవాద నిరోధక కార్యకలాపాల కోసం మారుతున్న పరిస్థితులకు తగ్గట్టుగా సరికొత్త వ్యూహాలను మార్పిడి చేసుకుంటాయని భారత రక్షణశాఖ వెల్లడించింది. ఇందుకోసం భారత సైన్యానికి చెందిన 65 మందితో కూడిన బృందం మంగళవారం రష్యాకు వెళ్లింది. నిజ్నీ నగరంలోని ములినో ట్రైనింగ్ గ్రౌండ్లో ఈ విన్యాసాలు జరుగుతాయని తెలిపింది. వీటివల్ల ఇరుదేశాల మధ్య రక్షణ సంబంధాలు బలోపేతం అవుతాయని, స్నేహబంధం మరింత పటిష్టంగా మారుతుందని పేర్కొంది. పరస్పర సహకారం, విశ్వాసం మెరుగుపడుతుందని వెల్లడించింది. ఇప్పటికే రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుండటంపై అసహనంగా ఉన్న ట్రంప్, తన సహాయకుడు పీటర్ నవారోతో భారత్ గురించి ఇష్టారీతిగా మాట్లాడిస్తున్నారు. నవారో వ్యాఖ్యలను ఇప్పటికే ఖండించిన భారత్, తన ప్రయోజనాలను కాపాడుకునే దిశగానే అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే ఎస్సీఓ సదస్సులో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మోదీ సమావేశమయ్యారు. ఇద్దరూ కలిసి కారులో ప్రయాణించి, తమ ఆలోచనలను పంచుకున్నారు. వీరిద్దరు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో కలిసి ఒకే వేదికపై కనిపించారు. ఇది ట్రంప్ అక్కసుకు కారణమైంది. దాంతో ఐరోపా దేశాలు కూడా భారత్‌పై వంద శాతం సుంకాలు విధించాలని సూచించారు. మిత్రదేశాలను కట్టడి చేసి రష్యాపై ఒత్తిడి తెస్తేనే ఉక్రెయిన్‌లో త్వరగా శాంతి నెలకొంటుందని ఒక అసంబద్ధ ప్రచారానికి తెరతీసిన ట్రంప్, ఇప్పుడు ఐరోపాను కూడా తోడు తెచ్చుకుంటున్నారు. ఈ ఒత్తిడికి తలొగ్గని భారత్, రష్యాతో స్నేహబంధాన్ని కొనసాగించేందుకే మొగ్గు చూపుతోంది. అందుకు తాజా పరిణామం ఓ నిదర్శనం.

# భారత రాజ్యాంగం మనకు గర్వకారణం

*- సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు*



నేపాల్లో యువత నిరసనలు హింసాత్మకంగా మారాయి. దీంతో అక్కడ రాజకీయ సంక్షోభం ఏర్పడింది. కొన్ని నెలల క్రితం బంగ్లాదేశ్‌లోనూ ఇదే పరిస్థితి. ప్రధాని పదవికి రాజీనామా చేసిన షేక్ హసీనా.. దేశాన్ని వీడి భారత్లో తలదాచుకుంటున్నారు. ఈ పరిణామాల నడుమ ఓ కేసు విచారణ సమయంలో భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. నేపాల్, బంగ్లాదేశ్లోని పరిస్థితులను ఉటంకిస్తూ మన రాజ్యాంగం పట్ల గర్వపడుతున్నట్లు పేర్కొంది. రాష్ట్రాల బిల్లుల ఆమోదంలో న్యాయస్థానం తనకు గడువు నిర్దేశించడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కోరిన అభిప్రాయం అంశమై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ముందు బుధవారం వాదనలు కొనసాగాయి. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ఈ ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పీఎస్ నరసింహా, జస్టిస్ ఎఎస్ చందూర్కర్ సభ్యులుగా ఉన్నారు. ఈ క్రమంలోనే రాజ్యాంగాన్ని ప్రస్తావించిన సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రజాప్రాముఖ్యం కలిగిన లేదా ప్రజలను ప్రభావితం చేసే ఏదైనా చట్టంపై సుప్రీం కోర్టు సలహా కోరే హక్కు రాష్ట్రపతికి ఉందన్నారు. "మన రాజ్యాంగాన్ని చూసి గర్విస్తున్నాం. పొరుగుదేశాల్లో ఏం జరుగుతుందో చూడండి. నేపాల్లో పరిస్థితి గమనించండి" అని వ్యాఖ్యానించారు. "అవును.. బంగ్లాదేశ్‌లోనూ' అంటూ జస్టిస్ విక్రమ్‌నాథ్ స్పందించారు.

బిల్లులను నెల రోజులకు పైగా రిజర్వ్ చేసే విషయంలో గవర్నర్ల అధికారాలను సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సమర్థించారు. అటువంటి కేసులు తక్కువే ఉన్నాయన్నారు. రాష్ట్రప్రభుత్వం ఆమోదించిన అన్ని బిల్లుల్లో 90 శాతం బిల్లులకు గవర్నర్ నెలలోపే సమ్మతి తెలుపుతారని చెప్పారు. 1970 నుంచి 2025 వరకు తమిళనాడుకు చెందిన ఏడు బిల్లులు సహా కేవలం 20 బిల్లులు మాత్రమే రిజర్వ్‌లో ఉన్నట్లు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.

# పర్యాటక క్షేత్రాలుగా యుద్ధ భూములు




ప్రకృతి వైపరీత్యాల వల రెండేళ్లుగా విధ్వంసాన్ని ఎదుర్కొంటున్న సిక్కిం పర్యాటక రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా తిరిగి పుంజుకోవాలని యోచిస్తోంది. ఇందులోభాగంగా 'భారత్ రణభూమి దర్శన్ ప్రోగ్రామ్ కింద ఇండో-చైనా సరిహద్దుకు సమీపంలో (ఉన్న డోక్లాం, చోలా యుద్ధక్షేత్రాలను పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటోంది. ఈ 'బ్యాటిల్ ఫీల్డ్ టూరిజం' అనే ఆలోచనను పర్యాటకరంగంలో తీసుకు వస్తున్న మరో కొత్త అధ్యాయంగా అక్కడి ప్రభుత్వం అభివర్ణించింది. సెప్టెంబర్ 27 నుంచి ఈ రెండు పర్యాటక ప్రాంతాలను ప్రారంభిస్తున్నట్లు సిక్కిం పర్యాటక కార్యదర్శి సీ శుభకర్ రావు తెలిపారు. భారత సైన్యం, బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్, పోలీసులతో చర్చించిన తర్వాత కేంద్రం ఆమోదంతో ఈ రెండు పర్యాటక కేంద్రాలను తెరవాలని నిర్ణయించుకున్నట్లు పర్యాటక కార్యదర్శి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు చోలా, డోక్లాంలలో ఇప్పటికే మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ప్రస్తుతానికి రోజూ రెండు ప్రదేశాల్లో 25 వాహనాలను అనుమతిస్తారన్నారు. దేశ రక్షణకు చారిత్రాత్మక యుద్ధ భూముల్లో మన సైనికులు పడిన కష్టాలు, చేసిన త్యాగాలు, వారి శౌర్యాన్ని పౌరులు స్వయంగా చూసి, తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఈ చర్యలు తీసుకున్నామన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ 'భారత్ రణభూమి దర్శన్ కార్యక్రమంలో మొదటిసారి 'యుద్ధభూమి పర్యాటకం' అనే భావనను ప్రజల ముందుకుతీసుకువచ్చారు. ఈ జాబితాలో డోక్లాం నాదులా, చోలాతో సహా సిక్కింలోని మరో మూడు ప్రదేశాలను చేర్చారు. దీనికోసం ప్రత్యేకంగా ఓ వెబ్‌సైట్‌ను కూడా రూపొందించారు. గ్యాంగ్టక్‌కు తూర్పున 68 కి.మీ. దూరంలో ఉన్న డోక్లాం భూటాన్, చైనా, భారత్ మధ్య ఉన్న త్రిసరిహద్దు ప్రాంతం. 2017 జూన్లో భూటాన్ తమదని చెప్పుకుంటున్న ప్రాంతంలో చైనా రోడ్డు నిర్మాణం ప్రారంభించడంతో ఈ విషయంలో భారత సైన్యం జోక్యం చేసుకుంది. డోక్లాం హక్కులపై ఇరుదేశాల సైన్యం మధ్య రెండు నెలలకు పైగా ప్రతిష్టంభన నెలకొనడంతో తర్వాత చైనా ఆ నిర్మాణ పనులను నిలిపివేసింది. 1967లో, నాథులా, చోలా ప్రాంతాల సరిహద్దు హక్కుల కోసం భారత్-చైనా దళాల మధ్య ఘర్షణ నెలకొంది. నాథులా ఇప్పటికే ప్రముఖ పర్యాటక కేంద్రంగా కొనసాగుతోంది.

## మోదీతో మాట్లాడాలని ఆసక్తిగావున్నా

**- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్**

సుంకాలకు సంబంధించి ఇటీవలి వరకు భారత్‌పై ఘాటు వ్యాఖ్యలు చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం రోజురోజుకు మారుతోంది. తాజాగా తన సోషల్ మీడియా 'ట్రూత్' వేదికగా మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా, భారత్‌మధ్య వాణిజ్య అడ్డంకులను పరిష్కరించడానికి తన పరిపాలన విభాగం ఇండియాతో చర్చలు కొనసాగిస్తోందని పేర్కొన్నారు. ఈ అంశంపై తన మిత్రుడైన భారత ప్రధాని మోదీతో వచ్చే కొన్ని వారాల్లోనే మాట్లాడేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్టు తెలిపారు. ఈ చర్చలు రెండు గొప్పదేశాలకు మంచి ఫలితాలు ఇస్తాయని ఆశిస్తున్నట్టు వెల్లడించారు. రష్యానుంచి అధికస్థాయిలో భారత్ చమురును దిగుమతి చేసుకొని విదేశాలకు అమ్ముతూ ఇటీవలి వరకు ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సుకు ఇటీవల హాజరైన ప్రధాని మోదీ అక్కడ చైనా అధ్యక్షుడు అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ద్వైపాక్షిక భేటీలు నిర్వహించారు. ఈ భేటీ అనంతరం చైనా చీకటి వలయంలో భారత్ చిక్కుకున్నట్టు ట్రంప్ విమర్శలు గుప్పించారు. అనంతరం కొన్ని గంటల్లోనే తన స్వరం మార్చారు. భారత్, అమెరికామధ్య బంధం చాలా ప్రత్యేకమైందని పేర్కొన్నారు. దానిగురించి ఆందోళన చెందనక్కర్లేదని తెలిపారు. ప్రధాని మోదీని ప్రశంసలతో ముంచెత్తారు. మోదీ గొప్ప ప్రధానమంత్రి అని కొనియాడారు. మోదీకి తానెప్పుడూ స్నేహితుడినన్నారు.

# సుంకాలు.. నూరుశాతం!

## భారత్, చైనాలను టార్గెట్ చేయాలంటూ ఈయూకి ట్రంప్ సూచన



ఉక్రెయిన్ యుద్ధం ముగించే అంశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. అందులోభాగంగా భారత్, చైనాలపై సుంకాల భారాన్ని పెంచి రష్యాపై ఒత్తిడి తీసుకురావాలని యోచిస్తున్నారు. ఆయా దేశాల దిగుమతులపై 100 శాతం సుంకాలు విధించాలని ట్రంప్ యూరోపియన్ యూనియన్ (ఈయూ)ను కోరినట్టు తెలుస్తోంది. ఈమేరకు ఫైనాన్షియల్ టైమ్స్ పేర్కొన్నట్టు పలు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.

రష్యాపై ఆంక్షలు విధించే అంశంపై సీనియర్ అమెరికన్, ఈయూ అధికారులు వాషింగ్టన్‌లో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఈయూ అధికారులతో ట్రంప్ కాన్ఫరెన్స్ కాల్లో మాట్లాడారు. రష్యాపై ఆర్థికఒత్తిడి తీసుకువచ్చేందుకు భారత్, చైనాలపై 100 శాతం సుంకం విధించాలని సూచించినట్టు తెలుస్తోంది. చమురు కొనుగోలు చేయడం ఆపేస్తామనే వరకు టారిఫ్‌ను కొనసాగించాలన్నారు. 'మేము ఇలా చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. కానీ, యూరోపియన్ భాగస్వాములతో కలిసి ముందుకువస్తేనే దీన్ని అమలుచేద్దాం' అని యూఎస్ అధికారి ఒకరు తెలిపారు. అమెరికా సూచనలు అమలు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా ఈయూ అధికారులు పేర్కొన్నట్టు సమాచారం. ఉక్రెయిన్ త్వరగా శాంతి నెలకొల్పాలని ఈయూ కూడా భావిస్తుంది. ఈ క్రమంలో రష్యాపై ఒత్తిడి తెస్తేనే అది సాధ్యమవుతుందని ట్రంప్ పేర్కొన్నారు. దీంతో యూరోపియన్ నేతలు కూడా ఆ దిశగా ఆలోచన మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. అయితే భారత్, చైనావంటి దేశాలపై ద్వితీయ ఆంక్షలు విధిస్తే నెలకొనే పరిణామాలపై వారు చర్చలు జరుపుతున్నారు. రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తుండటంపై భారత్, చైనాలపై ట్రంప్ కొన్ని రోజులుగా గుర్రుగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో భారత్‌పై 50 శాతం సుంకాలు విధించారు. ఇటీవల ఎస్సీవో సమ్మిట్‌కు భారత ప్రధాని మోదీ చైనాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్‌తో భేటీ అయ్యి ద్వైపాక్షిక చర్చలు జరిపారు. దీనిపై కూడా ట్రంప్ తన అక్కసును వెళ్లగక్కారు. మరోవైపు... భారత్‌లో నెలకొన్న వాణిజ్య అడ్డంకులు తొలగించుకునేందుకు సిద్ధంగా ఉన్నట్టు ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్టు పెట్టారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీతో మాట్లాడేందుకు ఎదురు చూస్తున్నట్టు తెలిపారు.

# నేపాల్‌లో ఆర్మీ కర్ఫ్యూ

**భారత సరిహద్దుల్లో హై అలెర్ట్**

జెన్-జడ్ ఆగ్రహంతో అల్లకల్లోలమైన నేపాల్లో పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు ఆ దేశ ఆర్మీ రంగంలోకి దిగింది, కర్ఫ్యూ ప్రకటించింది. మరోవైపు, నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ బుధవారం నిరసనకారుల బృందంతో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో యువ ఆందోళనకారులు తమ డిమాండ్లను వెల్లడించారు. రాజ్యాంగాన్ని తిరిగిరాయాలని డిమాండ్ చేశారు. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోన్న భారత్.. సరిహద్దుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసింది. సామాజిక మాధ్యమాలపై నేపాల్ ప్రభుత్వం నిషేధం విధించడంతో ఒక్కసారిగా పెల్లుబికిన ఆందోళనల తీవ్రతకు కేపీ శర్మ ఓలీ ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. దాంతో తదుపరి ప్రభుత్వం ఏర్పాటయ్యేవరకు పరిస్థితులను చక్కదిద్దేందుకు ఆర్మీ బాధ్యతలు తీసుకుంది. ఈ క్రమంలో సైనికులు రాజధాని కాఠ్మండూ వీధుల్లో పహారా కాస్తున్నారు. ప్రజలంతా ఇళ్లల్లోనే ఉండాలని కోరారు. నిరసనకారులు చర్చలకు రావాలని చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్గెల్ పిలుపునిచ్చారు. ఈ కర్ఫ్యూ వేళ.. విధ్వంసం, దోపిడీ, దాడులు వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

నేపాల్‌ను ఆనుకొని ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో మన దేశం భద్రతను పెంచింది."భారత్-నేపాల్ సరిహద్దులో హైఅలర్ట్ జారీ చేశాం. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కేంద్ర సాయుధ పోలీసు దళం సహస్ర సీమా బల్ భద్రతను పర్యవేక్షిస్తోంది" అని ప్రభుత్వ అధికారి ఒకరు వెల్లడించారు. ఉత్తర్ ప్రదేశ్‌లోని సరిహద్దు జిల్లాల్లో మార్కెట్లు మూగబోయాయి. తమ రోజువారీ జీవనానికి ఆటంకం ఏర్పడటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



**జెన్-జడ్ డిమాండ్లు..**

ఈ యువతరంగం నేపాల్ పాలనలో సమూల మార్పులు ఆశిస్తోంది. దానికి తగ్గట్టుగా కొన్ని డిమాండ్లను ముందుంచింది. "ఈ ఉద్యమం ఒక పార్టీ, ఒక వ్యక్తి కోసం కాదు. మొత్తం ఒక జనరేషన్, దేశ భవిష్యత్తు కోసం. కొత్త రాజకీయ వ్యవస్థ ఆధారంగానే శాంతి నెలకొంటుంది. అధ్యక్షుడు, నేపాల్ సైన్యం మా ప్రతిపాదనలను సానుకూలంగా అమలుచేస్తుందని భావిస్తున్నాం" అని ఓ ప్రకటనలో వారు పేర్కొన్నారు. ప్రస్తుత రాజ్యాంగాన్ని తిరిగి రాయాలని, మూడు దశాబ్దాలుగా రాజకీయ పార్టీలు సాగించిన అవినీతిపై దర్యాప్తు జరపాలని కోరుతున్నారు. అలాగే ఈ ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని అమరులుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. నిరుద్యోగాన్ని పారదోలేందుకు, వలసలు అరికట్టేందుకు, సామాజిక అన్యాయాన్ని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. వీరి బృందం ఆర్మీ ప్రతినిధులతో కలిసి అధ్యక్షుడిని కలవనుంది.

# పోలండ్‌పైకి రష్యా డ్రోన్లు

**- కూల్చివేసిన నాటో సభ్య దేశం**

**- నాటో సెక్రటరీ జనరల్‌కు సమాచారమిచ్చాం: టస్క్**

ఉక్రెయిన్‌తో పోరాడుతున్న రష్యా ఎలాంటి అనుమతి లేకుండా పోలండ్ గగనతలంలోకి డ్రోన్లను ప్రవేశపెట్టింది. ఉక్రెయిన్ ద్వారా ఈ సమాచారం తెలుసుకున్న పోలండ్ ముందుజాగ్రత్తగా వాటిని కూల్చివేసింది.నాటో సభ్య దేశంలోకి డ్రోన్లు ప్రవేశించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తమ గగనతలంలోకి డ్రోన్లు ప్రవేశించడంపై నాటో సెక్రటరీ జనరల్‌కు సమాచారం ఇచ్చామని పోలాండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ తెలిపారు.'మా గగనతలంలోకి చొరబడిన డ్రోన్లను కూల్చివేసినట్టు సాయుధ బలగాల ఆపరేషనల్ కమాండర్ నుంచి సమాచారం అందింది' అని ఎక్స్ వేదికగా ప్రకటించారు. ఈనేపథ్యంలో టస్క్ ఓ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన కార్యాలయం పేర్కొంది. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పోలండ్ నాలుగు విమానాశ్రయాలను మూసివేసింది.రష్యా డ్రోన్లు పోలండ్ గగనతలంలోకి ప్రవేశించాయని ఉక్రెయిన్ హెచ్చరించడంతో అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. జామస్క్ పట్టణం దిశగా డ్రోన్లు దూసుకొస్తున్నాయని చెప్పడంతో వార్సా చోపిన్ విమానాశ్రయాన్ని మూసివేశారు. డ్రోన్ల రాక సమాచారం తెలుసుకొని పోలాండ్ మిలిటరీ శ్రేణులు అప్రమత్తమయ్యాయి. తమ సరిహద్దులో ఉక్రెయిన్‌పై రష్యా దాడులు చేస్తోందనే సమాచారంతో యుద్ధవిమానాలు, రక్షణ వ్యవస్థను సన్నద్ధం చేశాయి. 'పోలండ్, దాని భాగస్వాముల విమానాలు గగనతలంలో పనిచేస్తున్నాయి. భూతల రక్షణ, రాడర్ నిఘా వ్యవస్థను సిద్ధం చేశాము' అని ఆపరేషనల్ కమాండ్ ఎక్స్‌లో పేర్కొంది.



**రష్యా దండయాత్రపై ఆందోళన**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మంచి ఉద్దేశాన్ని తాము నమ్మబోము అని ఒకరోజు ముందే పోలండ్ అధ్యక్షుడు కరోల్ నవ్‌రుకి వ్యాఖ్యానించారు. 'మా ప్రాంతాలకు అవసరమైన దీర్ఘకాలిక, శాశ్వత శాంతి కోసం ఎదురుచూస్తున్న సమయంలో.. పుతిన్ ఇతర దేశాలపైనా దాడి చేయడానికి సిద్ధంగా ఉన్నారని మేము విశ్వసిస్తున్నాం. అందుకే మా సాయుధ బలగాలను అప్రమత్తం చేస్తున్నాం. మా భాగస్వాములతో సంబంధాలను బలోపేతం చేసుకుంటున్నాం' అని కరోల్ పేర్కొన్నారు. అంతకుముందు జర్మన్ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్ సైతం పుతిన్ దూకుడుపై ఆందోళన వ్యక్తంచేశారు. 'సామ్రాజ్యవాద ప్రణాళిక ఉక్రెయిన్‌ను జయించడంతోనే ముగియదు' అని అన్నారు. నాటో సభ్యదేశాలుగా కొనసాగుతున్న ఫిన్లాండ్, పోలండ్ 2022నుంచి ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర గురించి ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే.

## కుప్పకూలిన స్వీడన్ ఆరోగ్యమంత్రి

**- నియమితులైన కొద్దిసేపటికే ఘటన**



స్వీడన్‌కు చెందిన ఆరోగ్యశాఖ మంత్రి ఎలిసాబెట్ లాన్ విలేకర్లతో మాట్లడుతూ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. మంత్రిగా నియమితులైన కొంతసేపటికే ఇది జరగడం గమనార్హం. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. స్వీడన్ ప్రధానమంత్రి ఉల్ఫ్ క్రిస్టర్సన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఎలిసాబెట్ లాన్‌ను ఆరోగ్యశాఖ మంత్రిగా ప్రకటించారు. ఈ ప్రకటన అనంతరం ఆమె విలేకర్లతో మాట్లాడారు. ఈ క్రమంలో ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. అనంతరం అక్కడ ఉన్నవారు ఆమెను ఆసుపత్రికి తరలించారు. రక్తంలో చక్కెరస్థాయిలు పడిపోవడంతోనే ఇలా జరిగిందని ఓ అధికారి తెలిపారు. ఆమె ఆరోగ్యానికి సంబంధించిన ఎలాంటి వివరాలను ప్రభుత్వం వెల్లడించలేదు.

## గ్రీన్‌కార్డులకు తప్పని వెయిటింగ్..

**నిలిచిన ఈబీ-3, ఈడబ్ల్యూ వీసాల జారీ**




అమెరికాలో ట్రంప్ సర్కారు వచ్చిన తర్వాత గ్రీన్‌కార్డులు, వీసాల జారీ, వలసపోవడం కష్టతరంగా మారిన సంగతి తెలిసిందే. ఈ తరుణంలో గ్రీన్‌కార్డు పొందడానికి అవకాశం ఉన్న మరో మార్గం కూడా తాజాగా నిలిచిపోయింది. ఈబీ-3, ఈడబ్ల్యూ వీసాల జారీని యూఎస్ స్టేట్ డిపార్ట్మెంట్ నిలిపివేసింది. 2024-2025 ఆర్థిక సంవత్సరానికి వాటి కోటా పూర్తికావడమే అందుకు కారణం. దాంతో వచ్చే ఆర్థిక సంవత్సరం వరకు అమెరికా దౌత్య కార్యాలయాలు ఈ వీసాలు జారీ చేయవు. అక్టోబర్ 1 తర్వాతే కొత్త కోటాపై నిర్ణయం వెలువడనుంది. అమెరికాలో ఆర్థిక సంవత్సరం అక్టోబర్ 1తో మొదలై సెప్టెంబర్ 30తో ముగుస్తుంది. నైపుణ్యం కలిగిన, నైపుణ్యం లేని కార్మికులు, నిపుణులు, పెట్టుబడిదారులు అందరికీ అవకాశం కల్పించేలా గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకునేవారిని కొన్ని గ్రూపులుగా విభజించారు. అందులో ఈబీ-3 విభాగాన్ని నైపుణ్యం కలిగిన కార్మికులు, నిపుణులు, ఇతర అర్హత పొందిన కార్మికులకు (ఈడబ్ల్యూ) కేటాయించారు. వార్షిక ఉపాధి ఆధారిత ఇమిగ్రేషన్ వీసాలలో 26.6 శాతం దీనికింద జారీ అవుతుంటాయి. ఈబీ-3లోని 'ఇతర కార్మికులు (ఈడబ్ల్యూ)' ఉప విభాగం కింద రెండేళ్లలోపు శిక్షణ లేక అనుభవం ఉన్న కార్మికులను పరిగణిస్తారు. దీనికింద ఏడాది కాలానికి 10వేల వీసాలు ఇస్తుంటారు. దీంతో ఈబీ-3 వీసాలకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. ఈబీ-3, ఈడబ్ల్యూ కేటగిరీల కింద భారత నిపుణులు ప్రియారిటీ డేట్లను పొందడంలో జాప్యాన్ని ఎదుర్కొంటున్నారు.

ఇప్పుడు వచ్చే ఆర్థిక సంవత్సరం వరకు ఈబీ-3 కేటగిరీ అందుబాటులో లేనందున.. కొత్త అప్లికేషన్లు ఏవీ ప్రాసెస్ చేయడానికి వీలు ఉండదు. అమెరికాలో గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకొన్న భారతీయులు.. ప్రాసెసింగ్‌లో తీవ్ర జాప్యాన్ని ఎదుర్కొంటున్నారు. సెప్టెంబర్లో విడుదలైన వీసా బులెటిన్ ప్రకారం.. భారత దరఖాస్తుదారులకు తుది ప్రాధాన్యం తేదీల్లో ఏ పురోగతీ లేదు. పరిమిత స్థాయిలో వీసాల లభ్యత, బ్యాక్‌లాగ్ సమస్యను ఇది వెల్లడి చేస్తోంది. ఇదిలాఉంటే.. వార్షిక పరిమితి దాటడంతో ఈబీ-1, ఈబీ-2 వీసాల జారీని కూడా సెప్టెంబర్ 30 వరకు అమెరికా ఇప్పటికే నిలిపివేసింది. సైన్స్, కళలు, విద్య, వ్యాపార, క్రీడలు వంటివాటిలో అసాధారణ సామర్థ్యం కలిగినవారిని ఈబీ-1 కింద పరిగణిస్తారు. అమెరికా వ్యాపారాలకు సంబంధించిన ఉద్యోగాలు చేస్తూ అత్యున్నత డిగ్రీలు కలిగినవారిని ఈబీ-2 కేటగిరీ కింద పరిగణిస్తారు. తాజాగా వీసాల జారీ నిలిపివేత ఈ విభాగాల్లో బ్యాక్‌లాగ్‌ను మరింత పెంచింది.

# యూఏఈపై భారత్ ఘన విజయం

- 57 పరుగులకే కుప్పకూలిన పసికూన
- ఆసియా కప్ తొలి టీ 20 మ్యాచ్
- సతాచాటిన టీమిండియా బౌలర్లు






అభిమానుల ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆసియా కప్ ప్రారంభమైంది. తొలి టీ20 మ్యాచ్‌లో పసికూన యూఏఈపై భారత్ ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన టీమ్ ఇండియా బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్ మొదలెట్టిన యూఏఈ భారత బౌలర్ల ధాటికి తట్టుకోలేకపోయింది. 57 పరుగులకే ఆలౌట్ అయింది. తర్వాత బ్యాటింగ్ చేసిన భారత్ ఒక వికెట్ కోల్పోయి నాలుగు ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. టాస్ ఓడిన యూఏఈ బ్యాటింగ్‌కు దిగగా బుమ్రా వేసిన 3.4 బంతికి అలీషాన్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. యూఏఈకి ఇది తొలి వికెట్. ఆ తరువాత వరుణ్ చక్రవర్తి వేసిన 4.4 బంతికి జోహైబ్ (2) కుల్దీప్ యాదవ్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఆ తరువాత యూఏఈ బ్యాటర్లు కొంత ఆచి తూచి ఆడారు. అయితే కుల్‌దీప్ యాదవ్ వేసిన 8.1 బంతికి రాహుల్ చోప్రా ఔటయ్యాడు. అదే ఓవర్‌లో (8.4) మహ్మద్ వసీప్ కూడా వెనుదిరిగాడు. ఆ తరువాత కుల్‌దీప్ వేసిన 8.5 బంతికి హర్షిత్ కౌశిక్ బౌల్డ్ అయ్యాడు. వెంటవెంటనే వికెట్లు కోల్పోయి ఆలౌట్ అయింది. ఇక డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్ పై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈసారి కప్ విజయం సునాయాసమే అన్న టాక్ కూడా వినిపిస్తోంది.




## పతకానికి బౌట్ దూరంలో

◆ అడుగుదూరంలో భారత్ స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్

లివర్‌పూల్: ఇప్పటికే రెండుసార్లు ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన భారత స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్.. ముచ్చటగా మూడోసారి మెగా టోర్నీలో పతకం సాధించేందుకు అడుగు దూరంలో నిలిచింది. ఈ తెలుగమ్మాయి ప్రపంచ చాంపియన్‌షిప్ 51 కిలోల విభాగంలో క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. తద్వారా పతకానికి కేవలం ఒక్క బౌట్ దూరంలో నిలిచింది. సెమీస్ చేరితే కనీసం కాంస్య పతకం ఖాయం అవుతుంది. అయితే, ప్రత్యర్థి నుంచి కఠిన సవాల్‌ను ఎదుర్కొని ప్రీ క్వార్టర్స్‌ను అధిగమించింది. మంగళవారం పోరులో అంతగా అనుభవం లేని జపాన్ బాక్సర్, 21 ఏళ్ల యున నిషినకపై నిఖత్ 5-0తో పోరాడి గెలిచింది. ఇక, రెండుసార్లు ఒలింపిక్ రజత పతక విజేత బ్యూస్ నాజ్ కకిరోగ్లు (టర్కీ) రూపంలో నిఖత్‌కు క్వార్టర్స్‌లో ముప్పు పొంచి ఉంది. పురుషుల విభాగంలో సుమీత్ (75 కిలోలు), సచిన్ సివాచ్ (60కి), నరేందర్ బ్రేవాల్ (90కి) ప్రీక్వార్టర్స్‌లోనే వెనుదిరిగారు. సుమీత్ 0-5తో కివాన్ (బల్గేరియా) చేతిలో, సచిన్ 1-4తో బిబార్స్ (కజకిస్థాన్) చేతిలో, నరేందర్ 1-4తో డిగో లెంజీ (ఇటలీ) చేతిలో ఓడారు.

## థ్రిల్ చేయడానికి వచ్చేశాం...

◆ బీసీసీఐ స్పెషల్ వీడియో పోస్ట్



ఆసియా కప్ 2025 టోర్నీలో టీమ్ ఇండియా తన తొలి మ్యాచ్‌లో యూఏఈతో ఢీకొట్టింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారతే ఈసారీ హాట్ ఫేవరెట్ అనడంలో సందేహం లేదు. ఇప్పటికే సిద్ధమైన భారత బృందం గురించి బీసీసీఐ ఓ స్పెషల్ వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసింది. అందులో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శుభ్మన్ గిల్, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ సహా టీమ్ ఇండియా ప్లేయర్లు ఉన్నారు. హార్దిక్ పాండ్య, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్ సాధన చేయడం అందులో చూడొచ్చు. “హలో వైట్ బాల్ క్రికెట్ ఫ్యాన్స్.. మిమ్మల్ని థ్రిల్ చేయడానికి మేం మళ్లీ వచ్చేశాం. ఫుల్గాగా రీఛార్జ్ అయ్యాం. గర్జించేందుకు సిద్ధం. గతంలో మేం ఇక్కడే వేటాడాం. ఛాంపియన్లుగా నిలిచాం. ఇక ఆసియా కప్లో ఎనిమిదిసార్లు విజేతలం. తొమ్మిదో సారి సులువేం కాదు. ఏ ప్రత్యర్థినీ తేలిగ్గా తీసుకోం. ఆసియా కప్ డిఫెండింగ్ ఛాంపియన్ వారసత్వాన్ని కొనసాగిస్తాం. ‘వరల్డ్’ను పరిగణనలోకి తీసుకొనే ముందు ‘ఆసియా’ తోనే ప్రారంభిస్తాం” అని భారత ప్లేయర్లు చెబుతూ ఉన్న వీడియో ఆకట్టుకుంది. ఇదే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీని టీమ్ ఇండియా కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. అప్పుడు కూడా టీమిండియా మ్యాచులు దుబాయ్‌లోనే జరిగాయి. అయితే, అది వన్డే ఫార్మాట్లో కాగా.. ఇప్పుడు టీ20 ఫార్మాట్లో జరుగుతోంది. 2023లో జరిగిన ఆసియా కప్ (వన్డే) భారత్ సొంతం చేసుకుంది.

## యూట్యూబర్‌తో వివాదం..

### క్రికెటర్ పృథ్వీ షాకు రూ.100 జరిమానా



క్రికెటర్ పృథ్వీ షా గురించి ఒక ఆసక్తికరమైన వార్త వెలుగులోకి వచ్చింది. ముంబైలోని సెషన్స్ కోర్టు షాకు రూ.100 జరిమానా విధించింది. అది కూడా చిన్న విషయం కోసం కాదు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ సప్నా గిల్ అనే మహిళ వేసిన కేసులో సమాధానం దాఖలు చేయనందుకు. ఈ కేసు 2023 ఫిబ్రవరి 15న మొదలైంది.

# ఆ ఐదు సిక్సులు నా జీవితాన్ని మార్చేశాయి!

◆ నాటి మ్యాచ్‌ను గుర్తుచేసుకున్న రింకూసింగ్



టిమిండియా బ్యాటర్ రింకు సింగ్ అనగానే పవర్ ఫుల్ హిట్టింగ్ మనకు గుర్తుకు వస్తుంది. ముఖ్యంగా ఐపీఎల్ 2023 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రింకు చివరి ఓవర్లో అద్భుతమే చేశాడు. ఐదు బంతులకు 28 పరుగులు అవసరమైన స్థితిలో.. యాష్ దయాల్ బౌలింగ్‌లో వరుసగా ఐదు సిక్సులు బాదాడు. ఈ సంచలన ఇన్నింగ్స్‌తో అతడు కోల్ కతా నైట్ రైడర్స్ జట్టును గెలిపించిన వైనం ఇప్పటికీ క్రికెట్ అభిమానుల కళ్లముందు మెదులుతుంది. ఈ ఇన్నింగ్స్ తర్వాతే రింకుకు జాతీయ జట్టులో స్థానం దక్కింది. అంతే కాదు.. ఈ అయిదు సిక్స్ వల్లే తన కాబోయే శ్రీమతి ప్రియ సరోజ్‌తో అతడి బంధం బలపడింది! ఈ విషయాన్ని ఇటీవల అతడు ఓ యూట్యూబ్ ఛానల్‌లో పంచుకున్నాడు. ప్రియ సరోజ్ లోక్సభ సభ్యురాలు. లఖ్నవూలో ఈ ఏడాది జూన్ 8న వీరిద్దరికీ నిశ్చి తార్థం జరిగింది. వీరి వివాహం నవంబర్ 18న వారణాసిలో సంప్రదాయ బద్ధంగా జరగనుంది. ‘ప్రియ ఫోన్లో మాట్లాడుతూ భావోద్వేగానికి గురై ఏడ్చేసింది. నా జీవితంలో ఆ రోజు ఎంతో ప్రత్యేకం. నేను కొట్టిన ఆ సిక్సర్ల వల్లే.. నా గురించి జనాలకు తెలిసింది. ఆ ఇన్నింగ్స్ నా కెరీర్‌తో పాటు నా వివాహానికి సాయం చేసింది. నిజానికి ఆ సమయంలో ప్రియ వాళ్ల నాన్నకు నేను ఎవరో తెలియదు. ఆయనకు క్రికెట్ అంటే ఆసక్తి కూడా లేదు’ అని రింకు సింగ్.. అప్పటి సంగతులను గుర్తు చేసుకు న్నాడు. ఆ ఐదు సిక్స్‌లతో తాను రాత్రికి రాత్రే సెలబ్రిటీని అయ్యానని రింకు ఆనందం వ్యక్తం చేశాడు. ఆ క్షణం నా జీవి తాన్ని మార్చివేసింది. నేను పడిన కష్టానికి ఆ మ్యాచ్ రూపంలో నాకు ప్రతిఫలం దక్కింది. నా అభిమానులు, ఇన్‌స్టా ఫాలోవర్ల సంఖ్య ఆ లైదు సిక్స్‌లతోనే పెరిగింది. రాత్రికి రాత్రే ప్రతిదీ మారిపోయింది’ అని పేర్కొన్నాడు. రింకు సింగ్ కొంత కాలంగా ఫామ్‌లో లేదు. ఐపీఎల్ 2025లోనూ చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. అయినప్పటికీ ఆసియా కప్ 15 మంది సభ్యుల టీమ్ ఇండియా స్క్వాడ్‌లో స్థానం సంపాదించుకున్నాడు. టీమిండియా..తొలి మ్యాచ్‌లో యూఏఈతో ఘనవిజయం సాధించింది.



## దుల్కర్‌కు జోడీగా పూజా

తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైన మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్. ఆయన హీరోగా కొత్త దర్శకుడు రవి నేలకుదిటి ఓ సినిమా తెరకెక్కిస్తున్నారు. డిక్యూ41 వర్కింగ్ టైటిల్. మూవీలో హీరోయిన్‌గా పూజాహెగ్డే ఖరారయ్యారు.. ఈ అప్‌డేట్‌ను పంచుకుంటూ చిత్ర బృందం స్పెషల్ వీడియోతోపాటు ఒక పోస్టర్‌ను విడుదల చేసింది.

## పుష్ప విలనే.. 96 డైరెక్టర్‌కు హీరో





96, సత్యం సుందరం వంటి క్లాసిక్ చిత్రాలను అందించిన దర్శకుడు ప్రేమ్ కుమార్ సి ఇప్పుడు తన కొత్త చిత్రాన్ని పట్టాలెక్కించేందుకు రెడీ అవుతున్నాడు. ఆయననుంచి ఓ సినిమా వస్తుందంటే ప్రేక్షకుల్లో సాలిడ్ ఇంపాక్ట్ క్రియేట్ అవుతుంది. ముఖ్యంగా తమిళ్ ఆడియెన్స్‌తోపాటు తెలుగు ప్రేక్షకుల్లోనూ ఈ డైరెక్టర్‌కు మంచి క్రేజ్ ఏర్పడింది. ఇక ప్రేమ్‌కుమార్ సి తన నెక్స్ట్ చిత్రాన్ని తొలుత హీరో విక్రమ్‌తో చేయాలని భావించాడట. కానీ, ఎందుకో ఆ ప్రాజెక్ట్ వాయిదా పడిందని తెలుస్తోంది. దీంతో ఇప్పుడు తన తదుపరి చిత్రానికి ఫహద్ ఫాజిల్‌ను హీరోగా తీసుకున్నట్టు కోలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఓ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందించనున్న చిత్రంలో తనదైన ఎమోషనల్ కంటెంట్‌ను నింపేందుకు ఈ డైరెక్టర్ రెడీ అవుతున్నాడట. 45 నిమిషాల నెరేషన్‌తో ఫహాద్‌ను ప్రేమ్‌కుమార్ ఇంప్రెస్ చేసినట్టు తెలుస్తోంది. ఇక ఈ సినిమాతో తమిళంలో ఫహాద్‌కు తొలి సోలో హిట్ దక్కడం ఖాయమని కోలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ 2026 జనవరిలో మొదలుకానుంది.

# కిష్కింధపురి.. కట్టిపడేస్తుంది

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రధాన పాత్రలో కౌశిక్ పెగల్లపాటి తెరకెక్కించిన చిత్రం 'కిష్కింధపురి'.అనుపమ పరమేశ్వరన్ కథానాయిక. బలమైన భావోద్వేగాలతో నిండిన హారర్ మిస్టరీ కథతో రూపొందిన చిత్రమిది. సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో సాయిశ్రీనివాస్ ఆసక్తికరవ్యాఖ్యలు చేశారు. ప్రేక్షకులు ఎవరైనా ఈ సినిమా చూసే సమయంలో ఫోన్ చూస్తే తాను ఇండస్ట్రీ వదిలి వెళ్లిపోతానని ఛాలెంజ్ చేశారు. రెండు గంటలు మనం సమయాన్ని మర్చిపోయేలా చేసేదే సినిమా. థియేటర్‌కు వచ్చిన ప్రేక్షకుడు రెండున్నర గంటలు ఫోన్ చూడలేదంటే ఆ సినిమా విజయం సాధించిందని అర్థం. 'కిష్కింధపురి' అలాంటి చిత్రమే. ఈ సినిమాకు వచ్చిన ఆడియన్స్ మొదటి పది నిమిషాల తర్వాత ఎవరైనా ఫోన్ పట్టుకుంటే.. నేను ఇండస్ట్రీ వదిలి వెళ్లిపోతాను. ఎవరూ ఫోన్ చూడరని ఛాలెంజ్ చేసి చెప్పగలను. కథ అంత ఆసక్తిగా ఉంటుంది. మంచి సినిమా చూశామనే అనుభూతి ఆడియన్స్‌కు ఇవ్వడానికి మేం 100శాతం కష్టపడ్డాం. ప్రతి సన్నివేశంలోనూ మా శ్రమమీకు కనిపిస్తుంది. మరో ప్రపంచంలోకి వెళ్తారు" అన్నారు. "తెలుగు ఆడియన్స్ కష్టాన్ని గుర్తిస్తారు. దానికి ఉదాహరణ 'భైరవం' సినిమానే. ఆ చిత్రంలో నా నటనకంటే నా కష్టమే అందరికీ కనిపించింది. ఆ మూవీ తర్వాత ఎక్కడికి వెళ్లినా నన్ను గౌరవిస్తున్నారు. దాని గురించే మాట్లాడుతున్నారు.చాలా నిజాయతీగా రివ్యూలు ఇచ్చారు. సినిమా ఫలితం మన చేతిలో ఉండకపోవచ్చు. మనం ఎంత కష్టపడుతున్నా మనేది మాత్రం పూర్తిగా మన చేతుల్లోనే ఉంటుంది" అని సాయి శ్రీనివాస్ చెప్పారు.





## అలా అంటుంటే.. హ్యాపీగా ఉంది

'లోక చాప్టర్ 1: చంద్ర (తెలుగులో కొత్త లోక) చిత్రంతో థియేటర్లలో కల్యాణి ప్రియదర్శన్ సందడి చేస్తున్నారు. మలయాళ హీరో దుల్కర్ సల్మాన్ నిర్మించిన సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకుంటూ రూ.కోట్లు వసూలు చేస్తోంది. దీనిపై కల్యాణి ప్రియదర్శన్ ఆనందం వ్యక్తంచేశారు. దేశంలోనే మొదటి ఫీమేల్ సూపర్ హీరో సినిమాలో నటించడం గర్వంగా ఉందన్నారు. "మలయాళంలో 'లోక చాప్టర్ 1: చంద్ర' భారీ విజయం సాధించిన దగ్గరనుంచి అందరూ నన్ను ఫీమేల్ సూపర్ హీరో అని పిలుస్తున్నారు. నా ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. ఈ సినిమా విజయం సాధించడానికి నాతోపాటు మా టీంలోని వారంతా కష్టపడ్డారు. ఈ సక్సెస్ క్రెడిట్ వాళ్లకు కూడా వెళ్తుంది. నేను ఈ చిత్రానికి సైన్ చేసినప్పుడు ఇంత విజయం సాధిస్తుందని ఊహించలేదు. మంచి కథలో భాగం కావాలని మాత్రమే ఆలోచించాను. చిత్రీకరణ చేసే సమయంలోనే ఇది కచ్చితంగా విజయం సాధిస్తుందని అర్థమైంది. ఈ సినిమా మొత్తాన్ని నేను భుజాలపై వేసుకొని మోసానంటూ ప్రేక్షకులు నన్ను అభినందిస్తున్నారు. కానీ, మా టీంలో పురుషులు, మహిళలు అనే తేడా లేకుండా ప్రతిఒక్కరూ దీనికోసం కష్టపడ్డారు. 'లోక చాప్టర్ 1: చంద్ర' మొదటి ఫీమేల్ సూపర్ హీరో సినిమా కావడం వల్ల ఎంతోమంది స్ఫూర్తి పొందుతున్నారు. హీరోయిన్స్ కూడా ఎలాంటి పాత్రల్లోనైనా చేయగలరు అని అందరికీ నమ్మకం కలిగింది" అని కల్యాణి ప్రియదర్శన్ చెప్పారు.

### రూ.30 కోట్ల సినిమా.. రూ.200 కోట్లు వసూలు

డామినిక్ అరుణ్ తెరకెక్కించిన ఈ చిత్రం ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకువచ్చింది. దుల్కర్ దీన్ని రూ.30 కోట్లతో నిర్మించగా.. ఇప్పటివరకూ రూ.200కోట్లు వసూలు చేసింది. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం ఓ పోస్టర్ విడుదల చేసింది. దేశవ్యాప్తంగా అత్యధిక వసూలు సాధించిన నాలుగో మలయాళ చిత్రంగా నిలిచిందని పేర్కొంది.

## అక్టోబర్‌లో 'ది రాజా సాబ్' బ్లాస్ట్




ప్రభాస్ హీరోగా నిధి అగర్వాల్, రిద్ధి కుమార్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా దర్శకుడు మారుతీ తెరకెక్కించిన చిత్రమే "ది రాజా సాబ్". మంచి బజ్ ఉన్న ఇంట్రెస్టింగ్ హారర్ ఫాంటసీ ఎంటర్టైనర్ చిత్రం నుంచి రానున్న అక్టోబర్ నుంచే హంగామా మొదలు కానుంది. అయితే సినిమా కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్‌కి ముందుగా ట్రైలర్ వచ్చేసి తర్వాత మొదటి సాంగ్ రానుంది. రీసెంట్‌గా నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఫస్ట్ సింగిల్‌ని ప్రభాస్ పుట్టినరోజు కానుకగా అంటే అక్టోబర్ 23న విడుదల చేయనున్నట్టుగా ఇపుడు కన్ఫర్మ్ చేశారు. సో అలాగే కాంతార-1తో మొదటి ట్రైలర్‌ని ప్లాన్ చేస్తున్నట్టు తెలిపారు. దీనితో 'ది రాజా సాబ్' విషయంలో అక్టోబర్‌లో డబుల్ బ్లాస్ట్ అని చెప్పాలి. ఇక ఈ సినిమాకి థమన్ సంగీతం అందిస్తున్న సంగతి తెలిసిందే.

## మహావతార్ తరువాత..'వాయుపుత్ర'!

ఇటీవల వచ్చిన 3డి యానిమేషన్ చిత్రం మహావతార్ నరసింహ ఎలాంటి విజయంసాధించిందో అందరికీ తెలిసిందే.ఇండియన్ సినిమాదగ్గర ఏకంగా 300కోట్ల గ్రాస్ అందుకున్న యానిమేటెడ్ సినిమాగా సంచలనం సెట్ చేసింది. ఇక ఈసిరీస్‌లో మరిన్ని సినిమాలు వస్తుండగా.. ఈ సినిమా తర్వాత సెన్సేషనల్ అనౌన్సమెంట్‌తో నిర్మాత నాగవంశీ వచ్చారు. 3డి యానిమేషన్‌లో "వాయుపుత్ర" అనే భారీయానిమేటెడ్ చిత్రాన్ని ప్రకటించారు. మరి ఈ సినిమాని కార్తికేయ, తండేల్ సినిమాలు తెరకెక్కించిన చందూ మొండేటి తెరకెక్కిస్తుండడం విశేషం.ఇక ఈ సినిమాని ఆల్రెడీ వచ్చే ఏడాది దసరా రేస్ రిలీజ్‌కి కూడా లాక్‌చేసేసారు. అలాగే దీనిపై వదిలిన పోస్టర్లు కూడా మంచి పవర్ఫుల్‌గా కనిపిస్తుండగా..పాన్‌ఇండియాలెవెల్లో సినిమావిడుదల కానుంది.

